
2-8Pg1exHMNWJQE Final.qxd:2-8Pg1exHMNWJQE Final.qxd 1/1/02 7:17 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-8-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 184 పేజీలు: 8 వెల: 6.50



ఒలింపిక్స్‌లో మూడో కాంస్యం ఆట లో

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు 'సుప్రీం' ఓకే




### ఉపకులాల వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చన్న ధర్మాసనం
### ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో ఆరుగురు జడ్జిల మెజార్టీ తీర్పు
### రాజ్యాంగ విరుద్ధమని వ్యతిరేకించిన జస్టిస్ బేలా త్రివేది

**న్యూఢిల్లీ,ఆగస్టు 1:** ఎస్సీ,ఎస్టీ వర్గీకరణను సుప్రీం ధర్మాసనం ఆమోదించింది. చీఫ్ జస్టిస్ వైవిచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఏడుగురు సభ్యుల ధర్మాసనంలో మెజార్టీ న్యాయమూర్తుల అభిప్రాయంతో వర్గీకరణ చేసుకోవచ్చని ఆమోదం తెలిపింది. ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేసుకోవచ్చని సూచించింది. రిజర్వుడు కేటగిరీలోనే ప్రాధాన్యత ఉన్న ఉప కులాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చే అంశం రాష్ట్రాలు చేసుకోవచ్చని సూచించింది. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఉపవర్గీకరణ కూడా అవసరమేనని అభిప్రాయపడింది. 6:1 మెజార్టీ తీర్పుతో ఇపుడు మాదిగరిజర్వేషన్ పోరాటసమితి పోరాటానికి న్యాయం జరిగినట్లు ఆ వర్గం భావిస్తోంది. రాష్ట్రాలు ఎస్సీ, ఎస్టీ కులాల్లో అత్యంత వెనుకబడిన కులాలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించే వీలు కలుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి 2004లో ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రస్తుత ధర్మాసనం పక్కనపెట్టింది. ఆనాడు ఇవి చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన కేసులో ఉప వర్గీకరణను కొట్టివేసింది. ఎస్సీ ఎస్టీలు ఒక ప్రత్యేక వర్గానికి చెందినవారని వారికి కేటాయించిన రిజర్వేషన్లలో వర్గీకరణ చెల్లదని కొట్టివేసింది.
అయితే ఆ తీర్పును ప్రస్తుత విస్తృత ధర్మాసనం పక్కనపెట్టింది. ఇదిలా ఉంటే ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతం వాల్మీకి, మజహబీ, సిక్కు సామాజికవర్గాలకు తొలిప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్‌ప్రభుత్వం చట్టంతెచ్చింది. ఎస్సీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణ చెల్లదని పంజాబ్ హరియాణా హైకోర్టు 2010లో తీర్పుచెప్పింది. 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్‌చట్టం ఉందని హైకోర్టు పేర్కొంది. షెడ్యూల్డు కులాల జాబితాలోకి ఏదైనా సామాజికవర్గం చేరాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, అసెంబ్లీలకు కాదని సుప్రీంకోర్టు 2004లో తీర్పుచెప్పింది. దాన్నే పంజాబ్ హరియానా హైకోర్టు తన తీర్పులో ప్రస్తావించింది. ప్రస్తుత ధర్మాసనంపై సిజెఐ జస్టిస్ చంద్రచూడ్‌తోపాటు బిఆర్ గవాయి, విక్రమ్‌నాథ్, బేలా ఎం త్రివేది, పంకజ్ మిత్తల్, మనోజ్‌మిశ్రా, సతీష్‌చంద్ర శర్మలుంటే వారిలో జస్టిస్ బేలా త్రివేది ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఉపకులాల వర్గీకరణ రాజ్యాంగ >>2

## ఎపిని నం.1 చేస్తా

### సీమలో కరవు లేకుండా చేయడమే లక్ష్యం
### కరవును దూరం చేసే ప్రణాళికలున్నాయి..
### అమెరికా స్థాయిలో పిల్లలు చదువుకోవాలి
### సామాజిక న్యాయం టిడిపి సిద్ధాంతం: సిఎం చంద్రబాబు



గురువారం సుండిపెంటలో జరిగిన ప్రజా వేదికలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఏపిని నెంబర్ వన్ రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. గురువారం నాడు శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై వచ్చారు.ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10.37 గంటలకు సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండుకు చేరుకున్నారు.అక్కడ నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి రాజకుమారి,జెసి విష్ణు చరణ్, మంత్రులు నిమ్మల రామనాయుడు, బిసి జనార్ధన్ రెడ్డి, ఫరూక్, గోట్లిపాటి రవికుమార్,ఏమ్మేలు పుష్ప గుచ్ఛంలు ఇచ్చి స్వాగతం పలికారు.అక్కడి నుండి రోడ్డు మార్గంలో శ్రీశైలక్షేత్రంకు 11.20 గంటలకు చేరుకున్నాడు. తదనంతరం శ్రీస్వామి అమ్మవార్ల దర్శనంకు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయ బద్దంగా దేవదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ పెద్దిరాజు, అర్చకస్వాములు ముఖ్యమంత్రికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేదమంత్రాలతో స్వామివారి దర్శనార్థం లోపలికి తోడుకొని పోయారు. ఆలయంలో ప్రధమంగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబా,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. తదుపరి 12.05 గంటలకు శ్రీశైలం నుండి బయలుదేరి శ్రీశైలంప్రాజెక్టుకు చేరుకొని అక్కడ గంగమ్మకు జలహారతీ ఇచ్చారు.అక్కడి నుండి బయలుదేరి సుండిపెంటలో గల ప్రజావేదిక వద్దకు 1.15 గంటలకు చేరుకున్నారు.
ఈ ప్రజావేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను ఉద్దేశించి మాట్లడుతూ శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను దర్శించుకోన్నానని అన్నారు.అదే విధంగా శ్రీశైలం జలశయం వద్దకు వెళ్లి కృష్ణమ్మకు జలహారతి ఇవ్వడం జరిగిందన్నారు.ఈ రోజు కృష్ణమ్మ ఎవిధంగా పరవళ్లు త్రోక్కుతుందో అ విధంగా మీ ఉత్సాహం ఉందని అన్నారు.జులై నెల 20 సంవత్సరాల కంటే ముందు జులై నెలలో శ్రీశైలం డ్యాం నిండిందని తెలిపారు.మీరు మొన్న ఎన్నికల్లో ఆశీర్వదించారు,శ్రీశైల మల్లన్న ఆశీర్వాదించారు కృష్ణమ్మ గలగలా పారుతుంది ఇక రాయలసీమలో కరువు అనే మాట లేకుండా చేయడం మనందరి సంకల్పం కావాలని అన్నారు.కృష్ణ జలాలను మిగులు జలాలను వాడుకోవచ్చునని చేప్పింది తెలుగు జాతి ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని గుర్తుచేసారు.ఈ సంవత్సరం చూస్తే శ్రీశైలం >>2

## నేడు అమరావతికి ఐఐటి నిపుణులు

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతానికి ఐఐటి నిపుణులు నేడు రానున్నారు.గతంలో నిలిచిపోయిన భవనాల సామర్థ్యతను ఇంజినీర్లు అధ్యయనం చేయనున్నారు.రెండు రోజుల పాటు రాజధాని అమరావతిలోని కట్టడాలను వారు పరిశీలన చేయనున్నారు. 2019కు ముందు నిర్మాణాలు ప్రారంభమై మధ్యలోనే పనులు నిలిచిపోయిన భవనాలను ఐఐటీ బృందం పరిశీలించనున్నది. ఫౌండేషన్ పనులు పూర్తి చేసుకుని అసంపూర్తిగా మిగిలిపోయిన పనులని స్థితిగతులను అధ్యయనం చేయనున్నారు. ఈ భవనాల ఫౌండేషన్ సామర్థ్యాన్ని పరిశీలించే బాధ్యతను ఐఐటి మద్రాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఐఎఎస్ అధికారుల నివాసాలు, మంత్రులు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నాణ్యతను అంచనా వేసే బాధ్యతను హైదారాబాద్ ఐఐటికి ప్రభుత్వం అప్పగించింది. 2019-2024మధ్య అధికారంలోఉన్న ప్రభుత్వం అమరావతి రాజధాని పురోగతిపై పెద్దగా శ్రద్ధ పెట్టలేదనే ఆరోపణలు కీలకంగా ఉన్నాయి. అమరావతితో పాటు విశాఖ,కర్నూలు నగరాలను రాజధానులుగా చేస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది .న్యాయస్థానం పరంగా ప్రతికూలత ఎదురు కావడంతో అసెంబ్లీలో మూడు రాజధానులకు సంబంధించిన ప్రతిపాదనల తీర్మానాన్ని రద్దు చేసింది.ఆ క్రమంలో ఆగిపోయిన అమరావతి నిర్మాణాలను ప్రస్తుత టిడిపి, >>2

## పెన్షన్ పంపిణీ విధానం భేష్



### నెల మొదటి రోజునే అందరికీ అందించాం
### గ్రామ సచివాలయ సిబ్బందికి అభినందనలు: డి.సిఎం పవన్

**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** పెన్షన్ పంపిణీ విధానంలో సిఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అద్భుత ఫలితాలను ఇస్తోందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.పెంచిన పెన్షన్ల మొత్తాలను ఆగస్టు నెల పెన్షన్ల మొదటి రోజునే విజయవంతంగా లబ్ధిదారులకు ఇచ్చామని ఆయన తెలిపారు. ఎపిలో గురువారం పెన్షన్ల పంపిణీపై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు.ఈ విషయంలో గ్రామ సచివాలయాల సిబ్బంది పకడ్బందిగా నిర్వహించారన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఉదయం పెన్షన్ల పంపిణీ ప్రారంభమైన రెండున్నర గంటల వ్యవధిలోనే 63 శాతం పూర్తవగా, మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతానికి 91.83 శాతం పంపిణీ పూర్తయిందని అధికారులు తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఉదయం ఆరు గంటల నుండే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటి రోజే 96 శాతం పైగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ఉన్నతాధికారులు లక్ష్యంగా నిర్దేశించారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఇళ్ల వద్దనే పింఛన్ల పంపిణీ చేసే విషయాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పెన్షన్ల పంపిణీని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వేగంగా నిర్వహిస్తున్నారు.
రెండు రోజుల్లోనే 100 శాతం పించన్ల పంపిణీ పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ దిశగా అధికారుల చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం 12.30 గంటల సమయానికి 59,56,439 మందికి రూ.2513.65 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ జరిగింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు, కలెక్టర్లు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇవాళ పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గుండుమల గ్రామం వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని పింఛన్ల తీరుపై లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. కాగా, గత నెలలో పెరిగిన పెండింగ్ పెన్షన్‌తో కలిపి రూ.7వేల చొప్పున పంపిణీ చేసిన ప్రభుత్వం ఈ నెల నుండి రూ.4 వేల పింఛన్ పంపిణీ చేస్తోంది. పెరిగిన పెన్షన్ పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఒకటో తేదీ ఉదయం ఆరు గంటలకే పెంచిన పింఛను రూ.4000 ఇంటి వద్దనే అందుకున్న అవ్వాతాతల మోముల్లో చిరునవ్వులే మా కూటమి ప్రభుత్వానికి దీవెనలు అని పేర్కొన్నారు.
పింఛన్లు అందుకున్న వితంతువులు, దివ్యాంగులు చెబుతున్న కృతజ్ఞతలే మాకు ఆశీస్సులు అని వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకున్న లక్షలాది మంది వ్యక్తం చేసిన ఆనందమే కూటమి ప్రభుత్వానికి అందిన వెలకట్టలేని బహుమానం అని లోకేశ్ ట్వీట్ చేశామన్నారు.

## రాష్ట్ర ఆదాయం పెంచుతాం పేదలకు పంచుతాం

### వైఎస్సార్సీ హయాంలో అప్పులు ఫుల్, ఆదాయం నిల్
### నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమగా చేశారు..
### మడకశిర నియోజకవర్గం, గుండుమలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో :** అసమర్థత, అవినీతితో వైఎస్సార్సీ ప్రభుత్వం రాయలసీమకు అన్ని విధాలా అన్యాయం చేసిందని సిఎం నారాచంద్రబాబునాయుడు అన్నారు. సీమ రైతులకు కనీసం డ్రిప్ సబ్సిడి కూడా ఇవ్వలేదని, వారి మీడియాకు మాత్రం ప్రకటనల రూపంలో 403 కోట్లు దోచిపెట్టారని, ఇది ఎవరి సొమ్మని ఇచ్చుకున్నారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై నిధులు ఖర్చు చేయకుండా సర్వే రాళ్లపై తన బొమ్మలకు జగన్ రూ.700 కోట్లు తగలేశారని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీ హయాంలో ఆదాయం నిల్.. అప్పులు ఫుల్ అని అన్నారు. ఐదేళ్లలో రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేశారని, ఆ అప్పులకు వడ్డీ రూపంలో ప్రతి యేటా రూ.72వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. రానున్న ఐదేళ్లలో కష్టపడి రాష్ట్ర ఆదాయాన్ని పెంచి పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. సత్యసాయి జిల్లా, మడకశిర నియోజకవర్గం, గుండుమల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. రామన్న, ఓబుళమ్మ అనే వృద్ధులకు వారి ఇంటికెళ్లి పింఛను అందించారు. అనంతరం రంగనాథ్ అనే రైతుకు చెందిన మల్బరీ పంటను పరిశీలించి షెడ్డులో పట్టు పురుగుల పెంపకాన్ని పరిశీలించారు. గ్రామాన్ని కలియ తిరిగి ప్రజలకు ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మొదటగా ఎల్లరూ చెన్నా గిదురా అని కన్నడలో పలకరించారు.

**ఈ పేదల ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది :**
ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు జవాబు దారి తనంతో ఉంటుంది. ఈ ప్రభుత్వం ఏం చేసినా మీ అందరికీ తెలియజేసి చేస్తుంది.చరిత్రలో మొదటిసారి ఒకే రోజు 97 శాతం పింఛన్లు పంపిణీ చేశాం. అర్హులందరికీ ఇంటి వద్దే పింఛన్లు అందించాం. నేనుకూడా నేరుగా వచ్చి పింఛన్లు అందించానన్నారు. మీ పట్ల బాధ్యతగా, జవాబుదారీ తనం, అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. దేశంలోనే పింఛన్ల పంపిణీని మొదట ప్రారంభించింది ఎన్టీఆర్. ఎన్టీఆర్ రూ.35 ఇస్తే దాన్ని నేను 75 చేశానన్నారు. 2014లో అధికారంలోకి >>2

## 5, 6న కలెక్టర్ల సదస్సు

### కీలకాంశాలపై సమీక్ష, మార్గదర్శకాలు



**విజయవాడ, ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ విడుదల చేసిన శ్వేత పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించే దిశలో ఈ నెల5వ,6వ తేదిల్లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల పాటు జిల్లా కలెక్టర్లు కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి మంత్రులు హాజరుకానున్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో ఎన్డీఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న మొదటి విస్తృత స్థాయి కలెక్టర్లు కాన్ఫరెన్స్ ఇదేనంటున్నారు. సచివాలయంల ఈ నెల 5వ,6వ తేదిలో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహణ ఏర్పాట్లుపై రెవెన్యూ >>2

## నేను మీకు అండగా ఉంటా: మాజీ సిఎం జగన్ 2లో

## 'సెబ్' రద్దుకు నిర్ణయం

### 19మందితో అధ్యయన కమిటీ

**విజయవాడ, ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖలో కీలక మార్పులు తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది.ఈ శాఖ పనితీరును మార్పు చేసే దిశలో చర్యలు తీసుకుంది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో- సెబ్ రద్దుచేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది.ఈ విషయాన్ని ఇప్పటికే సిఎం చంద్రబాబు ఈ శాఖపై శ్వేతపత్రం విడుదల సందర్భంలో స్పష్టం చేసారు.ఈ శాఖలో సంస్థాగత మార్పులుచేసే చర్యల్లో భాగంగానే వాటిపై అధ్యయనం కోసం అంతర్గత కమిటీని ఏర్పాటు జీవో జారీ చేసింది.మొత్తం 19మంది సభ్యులతో కూడిన ఈ కమిటీ తక్షణం మార్పులపై అధ్యయనాన్ని ప్రారంభించి నివేదికను అందిస్తోంది.ఈ కమిటీలో ఎక్సైజ్‌శాఖ డిసి నుంచి కానిస్టేబుల్ వరకు అందరిని సభ్యులుగా చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.2020లో అప్పటి ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖను రెండు ముక్కలుగా చేసింది.వీటిని ఎక్సైజ్. సెబ్ విభాగాలుగా చేసి కార్యకలపాలు నిర్వహించింది. సిబ్బంది కొరతతో పాటు ఇబ్బందులను సెబ్,ఎక్సైజ్ శాఖ ఎదుర్కొన్నాయి.ఆగస్టు 3వ తేదీలోపుగా అంతర్గత కమిటీ నివేదిక అందచేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.ఈ నివేదిక అనంతరం ఎక్సైజ్. సెబ్ విభాగాలును ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## 291కి పెరిగిన వయనాడు మృతులు

### మరో 200మందికిపైగా ఆచూకీ గల్లంతు
### ఇది జాతీయ విపత్తే...రాహుల్ గాంధీ



గురువారం వయనాడులో పర్యటిస్తున్న రాహుల్, ప్రియాంక

**వయనాడు,ఆగస్టు 1:** జిల్లాలోప్రకృతి సృష్టించిన విలయంలో మృతుల సంఖ్య 291కి పెరిగింది. మరో 200 మందికిపైగా ఆచూకీ గల్లంతయినట్లు అదికారులు తాజాగా అంచనావేసారు. మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని కూడా చెపుతున్నారు. ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు ఆనవాళ్లేలేకుండా పోయాయి. వందలాది గృహాలు నేలమట్టం అయ్యాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బురద తొలగిస్తున్న కొద్దీ శవాలు బయటపడుతున్నాయని సహాయక బృందాలు చెపుతున్నాయి. గత మూడు రోజులుగా సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల తాళ్ల సాయంతో తాత్కాలిక వంతెనలను నిర్మించి ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు. కేరళలోని చాలా పర్వతాల ఏటవాలు తీరు 20 డిగ్రీలకంటే ఎక్కువగా ఉంది. దీనివల్లనే ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. విరిగిపడిన కొండచరియల శిథిలాలు నదిలో ఎనిమిది కిలోమీటర్లమేర కొట్టుకుపోయాయి. కేరళ రెవెన్యూ మంత్రి కె.రాజన్, ఆరోగ్యమంత్రి వీణాజార్జి ఇరువురు కూడా సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉపద్రవంలో చూరాల్‌మల, ముండక్కయి ప్లాంటేషన్లలో పనిచేసే కార్మికులు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటివరకూ ఎంతమంది తేయాకుతోటల కార్మికులు గల్లంతయ్యారన్న వివరాలుకూడాలేవు.

**ఇది జాతీయ ప్రకృతి విపత్తు: రాహుల్ గాంధీ**
దేశంలోనే అత్యంత భయంకరమైన విషాదఘటన వాయనాడులో చోటుచేసుకుంది. ప్రజలు తమ ఇళ్లు కుటుంబ సభ్యులనుకోల్పోవడం బాధాకరం. ఇలాంటి సమయంలో వారిని ఏవిధంగా ఓదార్చాలో కూడా తెలియడంలేదని, నా తండ్రి రాజీవ్ చనిపోయినపుడు ఎలా >>2

## ప్రజా పద్దుల కమిటీ సభ్యులుగా సిఎం రమేష్, శ్రీనివాసుల రెడ్డి, బాలశౌరి

**విజయవాడ, ఆగస్టు1, ప్రభాతవార్త ప్రతినిధి:** లోక్‌సభ ప్రజాపద్దుల కమిటీ సభ్యులుగా ఎపికి చెందిన ముగ్గురు ఎంపిలు ఎన్నికయ్యారు. మచిలీపట్టణం లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు జనసేనకు చెందిన వల్లభనేని శౌరి, ఒంగోలుకు లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు తెలుగుదేశం పార్టీకి చెందిన మాగుంట శ్రీనివాసులరెడ్డి, అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు భారతీయ జనతా పార్టీకి చెందిన సిఎం రమేష్‌లకు పిఎసిలో అవకాశం లభించింది.
ఎన్నిక ద్వారా కొత్త లోక్‌సభ ఏర్పాటైన తరువాత ఎన్నికద్వారా ప్రజాపద్దుల కమిటీ సభ్యులను ఎన్నుకునేందుకు సిద్ధమయ్యారు.దీంతో 15 మంది కమిటీ సభ్యులకు 19మంది సభ్యులు పోటీలో నిలిచారు.అయితే చివరి నిమిషంలో నలుగురు సభ్యులు పోటీ నుంచి ఉపసంహరించుకున్నారు. దీంతో 15మంది సభ్యులు ఏకగ్రీవమయ్యారు. వారిలో మన రాష్ట్రానికి చెందిన వల్లభనేని బాలశౌరి,మాగుంట శ్రీనివాసులరెడ్డి, సిఎం రమేష్‌లు ఉన్నారు.లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పిఎసి చైర్మన్‌గా ఉంటారు.మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎంపిలు కాక టీఆర్‌బాలు, నిషికాంత్ దూబే, జగదాంబికా పాల్,రవిశంకర్ ప్రసాద్, త్రివేంద్ర సింగ్ రావత్, సౌగతరాయ్, అపరాజితా సారంగి, అమర్‌సింగ్, తేజస్వీ సూర్య,అనురాగ్ ఠాకూర్, కేసీ వేణుగోపాల్, ధర్మేంద్ర యాదవ్‌లు ఎన్నికయ్యారు.

2-8pg2exHMNWJQE.qxd:2-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1





గురువారం కృష్ణమ్మకు జలహారతి ఇస్తున్న సిఎం చంద్రబాబు

# ఎపిని నం.1 చేస్తా

>> ఇప్పటికే నిండిపోయింది ఇక రెండు మూడు రోజుల్లో నాగార్జునసాగర్ నిండుతుంది, పులిచింతల నిండుతుంది, సముద్రంలోకి పోయే నీటిని రాయలసీమకు పంపించి అని ్న రిజర్వాయర్‌లు పూర్తి అయితే రాబోయే 5 సంవత్సారాల్లో కరువు అనే మాట లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేయడం జరుగుతుందని అన్నారు.రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని అ నీళ్ల కూడా పండ్ల తోటలు, ఉద్యన పంటలు ఎక్కువగా పండించాలని అన్నారు.ఈ రాయలసీమను రతనాలు సీమగా తయారు చేస్తానని గత ఎన్నికల్లోనే హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.అదే విధంగా నీరు సంపద సృష్టిస్తుందని సంపద ప్రభుత్వాలకు ఆదాయం వస్తుంది తద్వారా పేదరికం నిర్మూలనం జరుగుతుందని చెప్పారు.శ్రీశైలంలో ఉండే పిల్లలు అమెరికాలో ఉండే న్యూయార్క్‌లో పనిచేసే శక్తిని ఇవ్వాలని నా అభిమతం అని వ్యాఖ్యా నించారు. రాష్ట్రాన్ని గత పాలకులు మొత్తం సర్వనాశనం చేసారు,భ్రష్టుపట్టించారు, విధ్వంసం చేసి వెళ్లిపోయారు ఇప్పుడు అన్ని చేయాలంటే నాకు ఒక ఐదు,పది సంవత్సరాలు పడుతుందని అనా ్నరు. కాని నాకు ఒక సంకల్పం ఉంది మా కూటమీ నేను కాని,పవన్ కల్యాణ్ కాని,నరేంద్ర మోడీ కాని అందరం కూడా ఒక దృఢ సంకల్పంతో ఉన్నామని చెప్పారు.ఈ రోజు ఒక వార్త తెలియడం జరిగిందని సుప్రిం కోర్టు ఎద్దైతే ఉందో ఎబిసిడి క్యాటగైరైజేషన్ సబబు అని ఒక నిర్ణయం చేయడం జరిగిందని వెల్లడిపరిచారు.సామాజిక న్యాయం అనేది తెలుగు దేశం పార్టి సిద్ధాంతం అని అన్నారు. అందరికి న్యాయం జరగాలి 1996,1997 సంవత్సరంలో రామచం ద్రరావు కమీషన్ వేసి అర్థిక పరిస్థితులను అధ్యయనం చేసి ఎబిసిడి వర్గికణ నేనే తీసుకోని వచ్చానని పునుర్ధఘాటించారు. ఈనాడు 7 జడ్జిస్ బెంచ్ ధృవీకరించారు దానిని ఆమొదం తెలపడం జరిగిందని వివరించారు.ప్రతి కులానికి,మతానికి న్యాయం చేయడం తెలుగుదేశం సిద్ధాంతం అన్నారు. సామాజిక న్యాయంలో భాగంగానే ఎన్నికల్లో అన్ని వర్గాలవారికి అవకాశాలు ఇచ్చి మంత్రులను, ఎమ్మెల్యేలను చేయడం జరిగిందని పేర్కన్నారు.మొన్నటి వరకు పాలనచేసిన పార్టి దోచుకోవడం,దాచుకోవడం మొత ్తం విధ్వంసం చేయడం,లేస్తే అబద్దాలు చేప్పడం అని ఎద్దేవ చేసారు.నేను ఏమిచేసానని గత పాలకులు అప్పుడే మాట్లడటం జరుగుతుందని నేనే ఏమిచేసిందని అనేది ఈప్రజలు సాక్ష్యం చేప్తుతారు అని అన్నారు. ఈ శ్రీశైలంను ఒక దివ్యక్షేత్రంగా తయారు చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.ఈ క్షేత్రం ఒక పుణ్యభూమి అని చెప్పారు. భారతదేశంమే కాదు ప్రపంచం మొత్తం కూడా వచ్చే అవకాశం ఉందని, ఇక్కడ సమస్యలన్ని పూర్తి చేయడం జరుగుతుం దని అన్నారు.దేవుడు కరుణించాడు సంపద సృష్టించే బాధ్యత నాది అని అన్నారు.ప్రజావేదిక ముగింపు అనంతరం అనంతపురంకు హెలి క్యాప్టర్‌లో వెళ్లారు.

# నిపుణులు

>> జనసేన,బిజెపి కూటమి తిరిగి ప్రారంభించే చర్యలను వేగవంతం చేసింది. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఈ ప్రాంతంలో పర్యటించి పరిస్థితులను గమనించారు.అమరావతి నిర్మాణాలపై ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసింది. కేంద్రం కూడా 2024-25 ఆర్థిక ప్రణాళికలో అమరావతి నిర్మాణంతో సహా ఏపీలో అభివృద్ధి పనులకు రూ.15000 కోట్లు కేటాయించింది.అమరావతి పనులను వేగవంతం చేసే ప్రభుత్వ చర్యల్లో భాగంగానే ఐఐటి నిపుణుల బృందం శుక్రవారం రాజధాని ప్రాంతంలో పర్యటిస్తుంది.హైకోర్టు.,కీలక రహదారులను పరిశీలిస్తుంది.

# పేదలకు పంచుతాం

>> వచ్చాక రూ.200 నుంచి వెయి ్యకి పెంచి తర్వాత 2వేలు చేశానన్నారు. ఇప్పుడు రూ.3వేలు నుంచి 4వేలు ఒకేసారి పెంచామన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా కలిపి జులై నెలలో రూ.7వేలు అందించామన్నారు. దివ్యాంగులకు రూ.3వేలు నుంచి 6వేలకు ఒకేసారి పెంచామన్నారు. శాశ్వత వికలాంగులుగా ఉన్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి రూ.10వేలు అందిస్తున్నామన్నారు. బాధ్యత గల ప్రభుత్వం అందరినీ ఆదుకుంటోంది. గత నెల రూ.4,408 కోట్లు ఈ నెల రూ.2,730 కోట్లు పింఛను రూపంలో లబ్ధిదారులకు అందించామన్నారు. యేడాదికి రూ.33,500 కోట్లు పింఛన్లకు ఖర్చు చేయబోతున్నాం అన్నారు. ఈ గుండుమల గ్రామంలోనే 398 మందికి రూ.16.82 లక్షలు ఇస్తున్నామంటే అది పేదలపై మా ప్రభుత్వానికి ఉన్న ప్రేమ. ఈ ప్రభుత్వం పేపదల ప్రభుత్వం, మీకు అండగా ఉంటుందని అన్నారు.

**రతనాల సీమ చేసే బాధ్యత మాది :**

ఒకప్పుడు ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు జిల్లా, నీళ్ల లేక కరువుతో అల్లాడుతుంటే పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. నీళ్లిస్తే బంగారం పండించే రైతాంగం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉంది. నిర్లక్ష్యంతో రాయలసీమను రాళ్ల సీమచేశారు.. ఆ రాళ్ల సీమను మళ్లీ రతనాల సీమ చేసే బాధ్యత మాది అన్నారు.

**సీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం:**

2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులపై రూ.68వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కానీ గత ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది..? మడకశిరకు హంద్రీనీవా కాలువ నేనే తీసుకొచ్చి నీళ్ల ఇచ్చానని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేకపోతుండడంతో ఇన్‌పుట్ సబ్సిడి విధానాన్ని నేనే ప్రారంభించా, ఇతర జిల్లాల్లో పింఛను తీసుకునే వారికి కనీస భూమి ఐదు ఎకరాల లోపు ఉండాలి, కానీ ఈ జిల్లాలో పింఛన్ తీసుకునేవారికి 10 ఎకరాలు ఉండొచ్చనే నిబంధనను తీసుకొచ్చామన్నారు.

నా సంకల్పం పేదరికం లేని దేశం పేదరికం లేని రాష్ట్రం.. పేదరికం లేని గ్రామం.. నా సంకల్పానికి మీరంతా అండగాఉండాలి. ఈగ్రామంలో ఎన్నికల్లో టిడిపికి మెజార్టీ వచ్చింది. ఎంఎస్.రాజు పోరాట యోధుడు, ఇప్పుడు అభివృద్ధి కోసం పోరాడుతారు. మడకశిరకు ఏం కావాలో అది చేస్తామన్నారు. అనంతపురం జిల్లాను అగ్రభాగాన పెట్టే బాధ్యత మేం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు.

# నేను మీకు అండగా ఉంటా: మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు 1,ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవ్వరు భయపడాల్సిన పనిలేదని,ప్రజల మధ్య నిలిచి వారి కోసం పోరాడతానని వైఎస్సార్సీ రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎవరు అధైర్యపడవద్దు,అన్ని విషయాల్లో చివరి వరకు అండగా మీతో నేనుంటానని వ్యాఖ్యానించారు.గురువారం తాడేపల్లిలో జగన్ క్యాంపు ఆఫీసులో ఆయనను ప్రజలు, కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున కలుసుకున్నారు. వారితో జగన్ నేరుగా మాట్లాడారు.వారి నుంచి వినతులు తీసుకున్నారు. తమను అధికార పార్టీ నాయకులు,అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని పలువురు ఆయనకు వినతి పత్రాలు సమర్పించారు.కొందరు నేడుగా గోడు విన్పించారు. సిఎం జగన్‌ను నేరుగా ఆయన కార్యాలయంలో కలిసేందుకు అవకాశాలు లేని నేపథ్యంలో ఇప్పుడు పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు ఆయనను నేరుగా కలుసుకునే ప్రయత్నం చేసారు.జగన్ వారి మధ్యకు వచ్చి మరి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలంతా కలసికట్టుగా ముందకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో ప్రతి కార్యకర్తకు తనతో సాటు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని స్పష్టం చేసారు.సంక్షేమ కార్యక్రమాలన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చినవే,వాటికి పేర్లు మార్చారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ అందే విధంగా జనం తరపున నిలిచి పోరాడతామన్నారు. రాష్ట్రంలో వైకాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటిద్దామన్నారు.మన పార్టీని బలహీనపర్చేందుకు ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తోందన్నారు.నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ ఉద్దేశపూర్వకంగా మన నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు.అధికార పార్టీ తెలివిగా నేరాలు చేసి, వాటిని మన పార్టీపై వేసేందుకుకు కుట్రలు సాగిస్తుందన్నారు. ఈ అంశాలపై ప్రజా, న్యాయ పోరాటాలు చేద్దామన్నారు. చంద్రబాబుకు రెగ్యులర్ బడ్జెట్ పెట్టే ధైర్యం లేదన్నారు.అందుకే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌ను విడుదల చేసాడన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎందుకు ప్రభుత్వ పనితీరుపై మౌనం వహించారన్నారు.



గురువారం అనంతపురం ప్రజావేదిక సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# 'సుప్రీం'ఓకే

>> విరుద్ధమని పేర్కొంటూ వర్గీకరణను వ్యతిరేకించారు. చీఫ్‌జస్టిస్ తన తీర్పును రాయగా మిగిలిన నలుగురు అదే తీర్పును సమర్ధించారు. అదేవిధంగా సర్వోన్నత న్యాయస్థానం ఎస్సీ ఎస్టీ కులాల్లో ఉపవర్గీకరణకు పంజాబ్, తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో తెచ్చిన చట్టాలను కూడా అనుమతించింది.ప్రస్తుతం రిజర్వేషన్లలో 15శాతం పొందుతున్న సామాజిక వర్గంలో ఇప్పటివరకూ రిజర్వేషన్ ఫలాలు పొందనివర్గానికి ప్రాధాన్యత ఇవ్వడంలో తప్పులేదని సుప్రీం అభిప్రాయపడింది. క్రమానుగతంగా వస్తున్న వివక్ష కారణంగానే ఈ వర్గాలు రిజర్వేషన్ ఫలాలు పొందలేకపోతున్నాయని, ఎదగలేకపోతున్నారని బెంచ్ అభిప్రాయపడింది. రాజ్యాంగంలోని 14వ అధికరణంకులాల ఉపవర్గీకరణను అనుమతిస్తోందని, ఒకప్రత్యేక వర్గానికిచెందిన కులాలుగా ఉంటే వాటిలో ఒక ఉపకులం ఫలాలు పొందకపోతుంటే వాటిని పరిశీలించాల్సిన అవసరం ఉందని చీఫ్‌జస్టిస్ తన తీర్పులో పేర్కొన్నారు. పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేసిన తీర్పుపై అప్పట్లో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇదే కేసుకు సంబంధించి మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి.

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మ oద కృష్ణమాదిగ కూడా ఒక పిటిషన్ దారుగా ఉన్నారు. ఈ పిటిషన్లు విచారించిన ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీచేసింది.ఇపుడు చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలోనే విచారణ జరిపి ఫిబ్రవరిలో తీర్పును రిజర్వుచేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి నిస్తూ గురువారం కీలక తీర్పువెలువరించింది. విచారణసమయంలో కేంద్రం కూడా ఎస్సీ ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థిస్తూ తన వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# శ్రీకృష్ణజన్మస్థానం, షాహీ ఈద్గా కేసు విచారణ

## ముస్లిం సంఘాల పిటిషన్ కొట్టివేసిన అలహాబాద్ హైకోర్టు

**మధుర(యుపి), ఆగస్టు 1:** అయోధ్య మసీదు మందిర వివాదంముగిసిన వెనువెంటనే దేశంలో మరో వివాదం న్యాయస్థానాలవరకూ ఎగబాకింది. ఉత్తరప్రదేశ్‌లో శ్రీకృష్ణ జన్మభూమిగా భావించేమధురలోనూ హిందూముస్లిం సంస్థలు కొన్ని దశాబ్దాలుగా న్యాయపోరాటంచేస్తున్నారు. మధుర శ్రీకృష్ణ జన్మభూమి అని హిందువులు వాదిస్తుండగా అది షాహీ ఈద్గా మసీదు అంటూ ముస్లిం పక్షాలు కోర్టుల్లో లెక్కకుమించిన పిటిషన్లు దాఖలుచేసారు. ఈ క్రమంలోనే తాజాగా ముస్లిం సంఘాలు దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్‌హైకోర్టు కొట్టివేస్తూ సంచలన తీర్పు ప్రకటించింది. శ్రీకృష్ణజన్మభూమి, షాహీ ఈద్గా మసీదు వివాదంపై తాజా విచారణజరిపిన అలహాబాద్ హైకోర్టు సంచలననిర్ణయం ప్రకటించింది. అర్డర్ 7 రూపల్ 11పై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ముస్లితం పక్షాలు దాఖలుచేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ మేరకు అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ మయాంక్ కుమార్ జైన్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీచేసింది. ఈ వివాదానికి సంబంధించిన పిటిషన్లనిర్వహణకు ముస్లిం పక్షాలు హైకోర్టులో సవాల్‌చేయగా అలహాబాద్ సింగిల్‌జడ్జి బెంచ్ తన తీర్పు వెలువరించింది. పూజా స్థలాలు, వక్ఫ్, పరిమితి చట్టం, నిర్దిష్ట స్వాధీన ఉపశమన చట్టాన్ని పేర్కొన్న ముస్లిం పక్షాలు ఇందులో హిందూ సంఘాలు దాఖలుచేసిన పిటిషన్‌లను కొట్టివేయాలని వాదించింది. అయితే ముస్లిం పక్షాలు దాఖలుచేసిన ఈ పిటిషన్లను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో సివిల్ దావా నిర్వహణకు సంబంధించి హిందూ సంఘాలు దాఖలుచేసిన పిటిషన్లను స్వీకరించింది. మధురలోని శ్రీకృష్ణ జన్మభూమి ఆలయం పక్కన ఉన్న షాహీ ఈద్గా మసీదుపై కొన్ని దశాబ్దాలనుంచి ఈ వివాదం కొనసాగుతోంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 102464
2nd Prize Rs.7000/- 73165
3rd Prize Rs.3500/-
06519 14826 25785 32473 38235
40248 56590 56625 84986 90692
4th Prize Rs.200/-
0296 0300 0541 1225 1843
1947 2386 3564 6123 6819
5th Prize Rs.100/-
0780 1324 1899 3584 3983
4043 6190 6323 8418 9361
6th Prize Rs.50/-
0052 1908 3406 5381 6638 8510
0645 1911 3433 5552 6714 8610
0670 1929 3593 5618 6909 8660
0697 2129 3682 5630 7057 8773
1320 2234 3694 5780 7266 9010
1454 2317 3740 5901 7393 9071
1498 2436 3790 6032 7587 9121
1501 2437 3839 6033 7621 9125
1507 2538 4493 6139 7628 9325
1525 2673 4571 6210 8067 9360
1660 2688 4610 6237 8098 9641
1665 2843 4618 6436 8207 9690
1688 3025 4760 6560 8249 9707
1802 3072 4825 6576 8287 9824
1850 3233 4845 6586 8311 9866
1873 3276 4892 6628 8331
1896 3402 5343 6630 8395

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 662791
2nd Prize Rs.7000/- 93732
3rd Prize Rs.3500/-
08822 22756 43865 45109 52676
54744 58967 79959 80573 97033
4th Prize Rs.200/-
0577 0719 1305 1345 1857
2027 3015 4792 7091 7195
5th Prize Rs.100/-
0663 2751 4032 4533 6261
6278 6309 7226 8318 9386
6th Prize Rs.50/-
0398 1730 3366 4900 6461 8497
0399 1871 3382 4989 6536 8513
0405 1991 3666 5044 6563 8525
0453 1998 3719 5083 6630 8549
0500 2093 3757 5237 6672 8706
0623 2097 3804 5339 7016 8895
0765 2135 4054 5401 7208 8927
0788 2196 4071 5452 7225 9016
0899 2379 4074 5479 7712 9051
1047 2464 4086 5551 7761 9239
1228 2490 4245 5567 7852 9356
1252 2613 4364 5807 7881 9370
1434 2855 4646 5841 8021 9420
1447 2882 4764 6062 8098 9607
1582 2961 4808 6312 8245 9952
1646 3203 4826 6364 8421
1668 3281 4836 6433 8472

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 762321
2nd Prize Rs.7000/- 72034
3rd Prize Rs.3500/-
13195 19047 37856 50300 58440
60718 62310 66674 84390 89101
4th Prize Rs.200/-
0216 0482 0757 3130 6089
6513 7284 7595 8276 9313
5th Prize Rs.100/-
1004 1196 2707 2846 3374
3443 3783 5369 7076 9910
6th Prize Rs.50/-
0047 1617 3828 5698 7395 8382
0058 1694 3911 5729 7449 8740
0117 1757 3917 5857 7456 8751
0158 2207 3954 5866 7561 8787
0170 2286 4044 6012 7580 8902
0258 2498 4336 6050 7786 8998
0432 2520 4553 6192 7819 9129
0705 2702 4874 6376 7881 9187
0707 2734 4929 6425 7893 9290
0830 2766 5146 6452 7934 9308
0919 2776 5212 6562 8029 9376
0999 2792 5328 6651 8034 9382
1088 2922 5359 6653 8105 9439
1259 3382 5364 6982 8179 9651
1295 3426 5416 7116 8187 9963
1332 3614 5484 7318 8252
1510 3734 5671 7322 8364

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 423249
2nd Prize Rs.7000/- 76153
3rd Prize Rs.3500/-
09388 11461 15518 20742 23652
23695 30610 54373 71375 97597
4th Prize Rs.200/-
0759 2280 3986 4977 6249
7110 8232 8298 8573 9269
5th Prize Rs.100/-
0526 2861 3984 4653 5401
9003 9431 9630 9811 9906
6th Prize Rs.50/-
0049 2171 3623 4751 6629 7979
0063 2232 3657 4885 6900 8191
0177 2249 3830 4907 6958 8474
0236 2284 3839 5267 7041 8499
0628 2376 3940 5306 7206 8503
0804 2479 4015 5386 7244 8541
1307 2606 4048 5497 7292 8695
1385 2669 4084 5641 7349 8752
1571 2679 4163 5837 7416 9157
1622 3045 4230 5878 7425 9350
1695 3314 4245 5928 7517 9456
1787 3340 4246 5945 7620 9528
1820 3361 4356 5997 7731 9639
1897 3406 4532 6055 7853 9725
2076 3449 4571 6327 7870 9957
2129 3491 4671 6465 7899
2164 3566 4687 6570 7934

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 696307
2nd Prize Rs.7000/- 43908
3rd Prize Rs.3500/-
22097 26143 37604 49892 51655
52037 58639 61764 76629 78710
4th Prize Rs.200/-
1274 1492 2117 2728 2870
5211 5375 8980 9569 9748
5th Prize Rs.100/-
2542 3219 3619 5962 6039
9017 9148 9295 9967 9969

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 752846
2nd Prize Rs.7000/- 10198
3rd Prize Rs.3500/-
03315 03997 11551 36245 38792
44978 53692 57512 74130 78534
4th Prize Rs.200/-
0654 2359 3891 3948 4928
5000 5432 6513 6852 9530
5th Prize Rs.100/-
1434 2332 3519 5222 6158
6317 6473 8217 9454 9710

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 826834
2nd Prize Rs.7000/- 76194
3rd Prize Rs.3500/-
12569 20154 35514 56765 61144
63759 76112 83181 84617 93700
4th Prize Rs.200/-
0106 0498 0993 3228 3882
4159 6281 8962 8985 9599
5th Prize Rs.100/-
1873 2924 3999 4030 4377
7261 7538 8058 8862 9793
6th Prize Rs.50/-
0135 1850 3029 4571 5817 7421
0201 1874 3046 4624 5966 7447
0272 1969 3054 4825 6346 8105
0302 2023 3153 4960 6389 8110
0329 2197 3163 4973 6520 8166
0353 2201 3199 5017 6696 8213
0414 2231 3664 5035 6732 8493
0688 2235 3667 5194 6748 8589
0921 2309 3693 5327 6759 8742
1064 2394 3823 5342 6874 8765
1338 2404 3834 5396 7006 9082
1571 2431 3856 5403 7008 9363
1598 2547 3884 5508 7086 9478
1608 2758 3940 5613 7149 9717
1697 2820 3951 5729 7233 9961
1817 2913 4250 5741 7308
1832 2996 4524 5783 7412

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 335628
2nd Prize Rs.7000/- 19935
3rd Prize Rs.3500/-
03950 23386 25062 29019 40245
53339 64157 66380 76302 93840
4th Prize Rs.200/-
1186 1733 2976 3836 3888
4537 4593 4809 7012 7210
5th Prize Rs.100/-
0560 0941 2253 2361 2753
3421 3665 4551 4553 8462
6th Prize Rs.50/-
0036 1744 3799 5152 6658 8684
0107 1781 3849 5164 6792 8816
0530 1845 3928 5364 6827 8883
0716 2016 3952 5369 7068 8888
0765 2128 3997 5406 7407 8978
1143 2159 4004 5427 7557 9275
1178 2234 4024 5457 7747 9303
1283 2258 4059 5547 7820 9324
1317 2344 4146 5676 7879 9420
1438 2998 4182 5717 8018 9479
1480 3040 4472 5728 8040 9511
1513 3154 4473 6091 8125 9646
1568 3218 4517 6122 8184 9815
1598 3395 4626 6243 8428 9905
1643 3596 4654 6299 8553 9977
1709 3612 4971 6395 8585
1741 3703 4976 6579 8617

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 761840
2nd Prize Rs.7000/- 94820
3rd Prize Rs.3500/-
15390 26238 26773 37819 59285
61145 61723 83204 83939 94410
4th Prize Rs.200/-
1500 1626 4461 4906 4988
5237 5656 7160 8097 8537
5th Prize Rs.100/-
0464 0545 2198 2367 4829
4895 6944 9710 9733 9816
6th Prize Rs.50/-
0010 1406 3270 4724 7109 9067
0098 1588 3275 5264 7422 9073
0228 1675 3407 5924 7484 9151
0241 1850 3634 5936 7500 9155
0315 1878 3641 5944 8054 9298
0437 2154 3751 6059 8161 9361
0488 2195 3816 6064 8548 9411
0629 2411 3866 6303 8646 9517
0635 2437 4064 6336 8714 9544
0695 2505 4157 6394 8729 9578
0729 2606 4288 6482 8754 9590
0760 2636 4383 6491 8847 9605
0879 2873 4564 6539 8850 9675
0963 2972 4566 6733 8888 9812
1037 3031 4597 6967 8904 9826
1046 3042 4664 7057 8906
1257 3267 4694 7081 8973

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 558432
2nd Prize Rs.7000/- 93700
3rd Prize Rs.3500/-
14710 25360 36563 47282 47851
58915 69563 71687 82291 93423
4th Prize Rs.200/-
1068 1528 2149 2875 3049
5929 6965 7564 9112 9485
5th Prize Rs.100/-
0477 1136 2043 2297 3340
3395 5027 6629 8004 8370
6th Prize Rs.50/-
0068 1570 3765 4349 6670 8286
0072 1638 3806 4415 6784 8525
0075 1855 3843 4528 6806 8617
0218 2102 3873 4582 7022 8933
0376 2609 3895 4857 7048 9094
0387 2652 4039 5286 7056 9171
0638 2662 4104 5396 7097 9195
0708 2776 4105 5441 7128 9266
0715 2953 4116 5582 7397 9314
0722 2977 4141 5592 7580 9468
0871 3026 4182 5909 7647 9489
1004 3187 4185 6042 7784 9557
1146 3188 4203 6058 7789 9752
1395 3310 4239 6172 7910 9908
1488 3529 4255 6459 8080 9981
1495 3649 4283 6572 8175
1541 3659 4334 6642 8257

6th Prize Rs.50/-
0050 1797 3617 5319 7022 8498
0085 1800 3660 5517 7072 8555
0095 1818 3902 5680 7237 8594
0529 1875 3971 5750 7238 8646
0625 2036 4050 5873 7360 8689
0658 2287 4098 5882 7364 8705
0819 2297 4148 5883 7415 8948
0844 2316 4351 5894 7482 9058
0923 2539 4423 5954 7517 9060
1044 2625 4481 6157 7708 9083
1092 2847 4603 6308 7838 9360
1226 2912 4671 6347 8012 9448
1290 2945 4786 6590 8046 9727
1397 3194 4871 6695 8056 9820
1448 3216 5160 6771 8178 9957
1609 3295 5213 6874 8189
1751 3304 5280 6992 8469

6th Prize Rs.50/-
0019 1597 3214 4799 6688 8335
0143 1641 3322 4821 6699 8645
0296 1658 3637 4908 6705 8708
0375 1883 3676 4923 6787 8734
0626 1887 3762 5062 6992 8858
0714 2244 3933 5100 7127 8962
0761 2257 3940 5193 7143 9013
0818 2283 4168 5495 7363 9292
0942 2317 4266 5603 7689 9300
1125 2336 4361 5649 7895 9369
1156 2381 4400 5808 7988 9465
1257 2491 4485 5834 8057 9510
1345 2582 4501 5950 8112 9612
1394 2617 4712 6022 8129 9814
1578 2626 4763 6351 8183 9976
1584 2675 4768 6371 8295
1595 2923 4770 6414 8307

# గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిపై ఎసిబి విచారణ

**విజయవాడ.ఆగస్టు1,ప్రభాతవార్తప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.వెంకటరెడ్డి అక్రమాలపై శాఖా పరంగా విచారణ చేసి నివేదికను ఎసిబికి పంపింది.2012-2024 మధ్య గనులు,ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చేసారని సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ ఆదేశాలు బేఖాతరు చేసారని ఆరోపణలు ఉన్నాయి.వెంకటరెడ్డిపై సస్పెన్షన్‌తో పాటు తదుపరి చర్యల కోసం ఎసిబికి నివేదిక పంపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేసారు. అయితే గనులశాఖ నుంచి ఆయన్ను బదిలీ చేయగానే రాష్ట్రం వదిలి హైదారాబాద్ వదిలి పోయినట్లు ప్రచారం జరుగుతుంది. గనుల శాఖలో భారీ అవినీతి జరిగినట్లు ప్రభుత్వం ఆరోపిస్తోంది.ఈ శాఖపై సిఎం చంద్రబాబు సైతం సమీక్షల్లో కీలక అంశాలు వెల్లడించారు.

# 5, 6న కలెక్టర్ల సదస్సు

>> శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా సమీక్ష చేపట్టారు.ఈ సమావేశానికి సిసిఎల్ఎ జయలక్ష్మి,ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు జి.సృజన, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి.అదనపు సిసిఎల్ఎ ఎస్,ప్రభాకరరెడ్డి, గుంటూరు రేంజీ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, ప్రణాళికా శాఖ డైరెక్టరు ఆర్.రాంబాబు, సిఆర్డీఎ అదనపు కార్యదర్శి శివరామకృష్ణ. జిఎడి డిప్యూటీ సెక్రటరీ రామ సుబ్బయ్య తదితర అధికారులు హాజరయ్యారు.కలెక్టర్లు కాన్ఫరెన్స్‌కు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పెషల్ సిఎస్ సిసోడియా ఆదేశాలు జారీ చేసారు.గత ప్రభుత్వ హయంలో జిల్లాల్లో భూములు,మైన్స్,ఇసుక.సహజ వనరుల దోపిడీ జరిగిందని గుర్తించినట్లు ఇప్పటికే సిఎం చంద్రబాబు పలు పర్యాయాలు ఆరోపించారు. ఆయా అంశాలపై శ్వేత పత్రాల విడుదల సందర్భంలోను సీఎం చంద్రబాబు గత ప్రభుత్వ విధానాల్లో అవకతవకలపై స్పష్టతను ఇచ్చారు.గత ప్రభుత్వ హయంలో ఆర్థిక విధ్వంసం జరిగిందంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేసారు. టిడిపి, జనసేన,బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులతో తరచు సమన్వయం అవుతున్నారు.

కీలక మంత్రిత్వశాఖలు నిర్వహిస్తున్న మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్,పి.నారాయణ, కింజరపు అచ్చెన్ననాయుడు,అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర,రామకృష్ణారెడ్డి .వంగలపూడి అనిత, సవిత సమీక్షలు నిర్వహిస్తున్నారు.వారితో పాటు మొత్తం 24 మంది మంత్రులు కలెక్టర్లు సమావేశంలో శ్వేతపత్రాల పరిధిలోని అంశాలతో సహా అన్నా క్యాంటీన్లు,తల్లికివందనం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితరంశాలపై సిఎం చంద్రబాబు కలెక్టర్లు కాన్ఫరెన్స్‌లో ప్రస్తావించే అవకాశం ఉందంటున్నారు.

# వయనాడు మృతులు

>> బాధపడ్డానో ఈరోజు కూడా నాకు అలాగే అనిపిస్తోందని రాహుల్ భావోద్వేగానికి లోనయ్యారు. తనవరకూ తాను ఇది జాతీయ విపత్తుగానే భావిస్తున్నానని, భారీగా ప్రాణ,ఆస్తినష్టం సంభవించిందని, కేరళకు జరిగిన నష్టం దేశానికి తీరని విషాదం అని అన్నారు. రాజకీయాలకు ఇది సమయం కాదని బాధితులందరికీ అవసరమైన సాయం అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. బాధితులకు సాయం అందేంతవరకూ కాంగ్రెస్ వారిపక్షాన పోరాడుతుందని ఇలాంటి విపత్తులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.

ప్రకృతి భీభత్సంలో వెలికి తీసిన మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలన్నా భయమవుతోందని వైద్యులు వణికిపోతున్నారు. హృదయవిదారక పరిస్థితుల్లో కలత చెందుతున్నట్లు వారంటున్నారు. ఒకదశలో పారిపోవాలని భావించానని ఒక ప్రభుత్వ వైద్యురాలు చెప్పింది. ఎన్నో ఏళ్లుగా వైద్యవృత్తిలో ఉన్నా. ఎన్నో మృతదేహాలకు పోస్టుమార్టంచేసా. ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఒక శరీరంచూస్తే మొత్తం ఛిద్రమయింది. రెండోదాన్ని చూడలేకపోయా. అదికూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వరుసగా వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తించలేనంతగా ఉండటం కలిచివేసిందని చెప్పింది. ఆప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోవాలనుకున్నానని కానీ ప్రత్యామ్నాయం లేదని ఆమె వాపోయింది. అలాగే 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు ఆమె వెల్లడించింది. కాగా ఇతరప్రాంతాలనుంచి ఫోరెన్సిక్, వైద్యబృందాలుకూడా చేరుకుని రాత్రి 12 గంటలవరకూ విధులు నిర్వర్తిస్తున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 02-08-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి మ.3.27
ఆరుద్ర ఉ.10.58
వర్జ్యం రా.11.28-1.08
దు.ఉ.8.30-9.22, 2) మ.12.48-1.40
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.6.00-6.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది.

**వృషభం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**మిథునం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభాపాటలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**కర్కాటకం :** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**కన్య:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. చర్యాగోష్ఠులలో పాల్గొంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. బంధువుల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** సంగీత సాహిత్యలపై ఆసక్తి చూపుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**మకరం:**పనులలో పురోగతి సాధిస్తారు. మిత్రులను కలిసి ఆనందంగా పొందుతారు.

**కుంభం :** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. వస్తు సేకరణ.

**మీనం :** విద్యా, సిరిసంపదలు పొందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఇంద్రకీలాద్రి అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి

**విజయవాడ ఆగస్టు 1 ప్రభాతవార్త** ప్రతినిధి: విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఢిల్లీలో గురువారం కేంద్రమంత్రి షెకావత్‌ను కలిశారు. ప్రసాద్ పథకం కింద బెజవాడ ఇంద్రకీలాద్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.100కోట్లు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎంపీ కేశినేని అభ్యర్థనపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని చిన్ని "ఎక్స్" వేదికగా తెలిపారు. దుర్గ గుడి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కుడా ఎంతో సహకరిస్తోందని తెలిపారు.

## పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఎఎజి పోన్నవోలు సుధాకర్‌రెడ్డికి అర్హత లేదు - హైకోర్టు

**విజయవాడ.ఆగస్టు1, ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు భద్రత పొందేందుకు మాజీ ఏఏజీ పోన్నవోలు సుధాకర్‌రెడ్డికి అర్హత లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తనకు భద్రత కల్పించాలని కోరుతూ పొన్నవోలు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజ్యాంగ, చట్టబద్ధ పదవులు నిర్వహించినంత మాత్రాన పోలీసు భద్రతకు అర్హులు కాదని ఉన్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రాణహాని లేదని సెక్యూరిటీ రివ్యూ కమిటీ ఇప్పటికే క్లారిటీ ఇచ్చిందని ధర్మాసనం గుర్తు చేసింది. కమిటీ నివేదికపై అభ్యంతరాలుంటే సవాల్ చేసుకోవాలని సూచించింది. ప్రాణహాని ఉందని నిర్ధారణ జరిగి ప్రభుత్వం భద్రత కల్పిస్తే ఆ ఖర్చు పోన్నవోలు భరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. పోన్నవోలు గత ప్రభుత్వంలో ఎఏజీగా పనిచేసారు. స్కిల్ స్కామ్ కేసులో ఆయన ప్రభుత్వం పక్షాన కీలకంగా వాదించారు. ప్రభుత్వం మారగానే ఆయన తన పదవికి రాజీనామా చేసారు. ఈ నేపథ్యంలో ఆయన తనకు ప్రాణహాని ఉందని ప్రభుత్వం భద్రత కల్పించేలా ఆదేశించాలని హైకోర్టును ఆశ్రయించారు.

## నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోళ్లు ప్రారంభం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 1, (ప్రభాతవార్త) :** అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, ఏపీ ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొబ్బరి కొనుగోలు కేంద్రంలో కొబ్బరి కొనుగోలును గురువారం ప్రారంభించారు. ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు మాట్లాడుతూ రైతులు తమ భూమి వివరాలను ఆర్బికేల్లో నమోదు చేయించుకుని, కొబ్బరి కొనుగోలు కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల నుండే ప్రైయారిటీ ప్రకారం కొబ్బరిని కొనుగోలు చేశామన్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎండలో ఆరబోసిన కొబ్బరి నాణ్యత, తేమ శాతంను పరిశీలించి కొనుగోళ్లు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో కృషివల కోకోనట్ ఫార్మ ర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘ వులు, కంపెనీ సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, రైతులు ఉప్పుగంటి భాస్కరరావు, నక్కా భాస్కర రావు, గుత్తుల చంటి పాల్గొన్నారు.

# పొద్దుపొడవక ముందే తలుపు తట్టి 'పెన్షన్'



నిరుపేదలకు మైనారిటి ప్రజల వార్డుల్లో పెన్షన్లు పంపిణి చేస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తెల్లారకనే పొద్దుపొడవకనే పేదవాని ఇల్లు తలుపుతట్టి ప్రభుత్వం సామాజిక పెన్షన్‌ను అందించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో సచివాలయ ఉద్యోగులకు కమిషనర్ ఎం.రమేష్‌బాబు బుధవారం సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ గారు యాప్ ఓపెన్ చేయకముందే శ్రీకాళహస్తిలో పెన్షన్లు పూర్తి అయ్యాయని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ఈ మేరకు ఉద్యోగుల ఆయా వార్డుల్లో వేకువజాము 5గంటల నుంచే తలుపుతట్టి ప్రభుత్వం అందించిన రూ.4వేల పెన్షన్లను కొందరికి రూ.6వేలు, మరికొందరికి రూ.10వేలు పెన్సన్లను అందించారు. దాంతో నిరుపేద ముఖంపై నవ్వు కనబడింది.

**బాబు జవాబుదారి తనానికి నిదర్శనం:** శ్రీకాళహస్తిలోని 32వ వార్డు దర్గా మిట్టలోని మైనారిటి ముస్లింలు నివాసముంటున్న ప్రాంతాల్లో గురువారం శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్లను పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు శాశ్వత పథకాలు అందించే సత్తా ఒక్క చంద్రబాబునాయుడకే ఉందన్నారు. నిరు పేదలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. గతంలో పరిపాలించిన వారు

### ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం బాబు నైజం : ఎమ్మెల్యే

'రుణాంధ్రాగా'మారి బొక్కసం ఖాళీ చేసి పరిపాలన అందించారన్నారు. అయితే చిల్లి గవ్వ లేకున్నా అధికారి చేపట్టిన వెంటనే నిరుపేదలకు ఇచ్చిన మాట ప్రకారం నెల పెన్షన్ నాలుగువేల రూపాయలతో పాటు మూడు నెలల బకాయిలు రూ.3వేలు కలిసి ఒక్కొక్కరికి రూ.7వేలు అందించారన్నారు. రెండవ నెల కూడా పెదలు ఇబ్బంది పడకూడదని రూ.4వేలు పెన్షన్‌ను నిరుపేదల ఇంటికి పంపి తలుపు తట్టి అందించినారన్నారు. శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో సుమారు 8287 మంది పెన్షన్ దారులు కాగా 99శాతం మందికి అందించినారని ప్రభుత్వ నిర్ణయం అమలులో చొరవ చూపిన సచివాలయ సిబ్బందిని అభినందించారు. ఓ వైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు రాబట్టుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రేయింబవళ్ళు పరిశీలిస్తున్నారు. కేంద్రంపై వత్తిడి తెచ్చి నిధుల వేటలో పరుగులు తీస్తున్నారని సుధీర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చొరవకు తోడు ఉప ముఖ్య మంత్రి సహకారంతో కేంద్రంలోని పెద్దలతో చర్చలు జరుపుతూ నిధులు రాబట్టుటకు కృషి చేస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి అభి వృద్ధికి కూడా ప్రత్యేక నిధులు కోరామని నివేదికలు సమర్పించామని సభల్లో తెలిపారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా అభి వృద్ధికి చిరునామాగా మార్చుటకు ప్రయత్నిస్తున్నామని ప్రజలు సహకరించాలని సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.



## శాంపిల్ 'లడ్డూ'లేవి?

### -క్వాలిటీ ముడిసరుకులతో తయారీ ఎప్పుడు?

**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రంగా, ప్రియంగా భక్తులు స్వీకరించే "లడ్డు"నాణ్యత ప్రమాణాలు పెంచి మరింత రుచి కకంగా లడ్డూప్రసాదాలు భక్తులకు అం దించే దెప్పుడనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. లడ్డూల నాణ్యత లేదని, రుచికరంగా ఉండటం లేదని గతంలో భక్తుల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఉన్నతాధికారులు ప్రసాదాల నాణ్యత తీసికట్టుగా మార్చారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం, సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుడైన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు తిరుమలపవిత్రతను, స్వామివారి ఖ్యాతిని కాపాడేందుకు చర్యలు తీసుకున్నారు. తొలి అడుగుగా టిటిడికి నూతన సమర్థవంతమైన ఐఏఎస్ అధికారి జె.శ్యామలరావును ఇఒగా నియమించారు. ఆయన రావడంతోనే సామాన్య భక్తుల దర్శనాలు, క్యూలైన్లలో సౌకర్యాలు మెరుగుపరచడం, అన్నప్రసాదాలు నాణ్యత, లడ్డూప్రసాదం నాణ్యత ,రుచిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏకంగా ఆలయ పోటు కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో లడ్డూల నాణ్యత తీసికట్టుగా ఉండటం వెనుక కారణాలను ఆరా తీసి, అందుకు లోపాలను కనుగొన్నారు. నాణ్యతతో కూడిన నెయ్యి ప్రధానమని తెలుసుకున్నారు. ఆ దిశగా అడుగులు వేసి నూతన ప్రయోగాత్మకంగా నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు తెప్పించుకుని లడ్డూలు తయారు చేసి, వాటి నాణ్యత పరీక్షించాలని భావించారు. ఇప్పుడు ఆ చర్యలు మొదలయ్యాయి. నాణ్యత శాంపిల్ లడ్డూలు తయారైతే వాటి రుచి, నాణ్యత పరిశీలించి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం టిటిడి అదనపు ఇఒగా సమర్థవంతమైన అధికారి చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి బాధ్యతలు చేపట్టారు. ఆయన స్వామివారి కైంకర్యాలు, ప్రసాదాల తయారీ నాణ్యతగా ఉండాలని చూస్తున్నారు. ఒక్కో లడ్డూ ధర 50 రూపాయలకు టిటిడి భక్తులకు విక్రయిస్తున్నా లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైందని, లడ్డూప్రసాదంలో జీడిపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు మిశ్రమం అస్సలు కనిపించడం లేదని, చక్కెరశాతం ఎక్కువగా ఉందని గతంలో భక్తుల నుండి ఫిర్యాదులు. నాణ్యత ఉన్న నెయ్యి. శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు ఇఒ సూచించారు.

## బాబు చెప్పిందే చేస్తారు.. చేసేది చెప్తారు

### - క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ దారులను పెట్టుకొని ప్రతి నెల వారికి 1వ తేదీ అందరికంటే ముందుగానే 7 గంటలలోపే పింఛన్లు అందేలా నువ్వు చర్యలు తీసుకుంటూ వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు తదితరులకు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరిగిందని దీంతో అవ్వా, తాత ముఖాలలో చిరునవ్వు కనిపిస్తోందని ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిందే చేస్తారని చేసేదే చెప్తారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా రాయచోటి పట్టణంలోని మాసాపేట టీ కొట్టులో ఒక సామాన్య వ్యక్తిలా టీ తాగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా ముందుకు వెళ్లారు. ఉదయం 6 గంటల నుంచి రాయచోటి పట్టణంలోని వివిధ వార్డులలో మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. రాయచోటి ప్రాంతంలోని పలు మండలాల్లో మంత్రి పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాయచోటి జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా రాయచోటిని రాష్ట్రంలోనే ఒక మంచి పర్యాటక ప్రాంతంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయచోటిని ఆదర్శ జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నా రన్నారు.

# తిరుమల సమాచారం

## జులైలో వెంకన్న హుండీ ఆదాయం రూ.125కోట్లు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీ కాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా జులై మాసం లోనూ కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లరూపాయలుపైగానే రికార్డు చేకూరింది. దాదాపు 125కోట్ల రూపాయల పైగానే ఆదాయం నమోదైంది. జులైనెలకు సంబంధించి గత 31రోజుల హుండీ ఆదాయం 125కోట్లు దాటడం విశేషం. దేశ విదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం కనిపిస్తోంది. ఇందుకు నిదర్శనంగా గతనెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే రోజువారీగా దాదాపు 4కోట్లు రూపాయలు పైమాటగానే చేకూరింది. భక్తుల రద్దీతో బాటు మొక్కుబడుల రూపంలో కానుకలు హుండీకి భారీగానే చేరాయి. ప్రతిరోజూ సరాసరి 4కోట్లు రూపాయలు వరకు హుండీ ఆదాయం లభించింది. జులైలో వరుసగా 1వతేదీ సోమవారం 4.91కోట్లు రూపాయలు, 2వతేదీ 4.09కోట్లు, 4న 4.23కోట్లు, 9వతేదీ 4.51కోట్లు, 11న 4.23కోట్లు, 12న 4.69కోట్లు, 15న 4.72కోట్లు రూపాయలు అలాగే 16వతేదీ ఆణివార ఆస్థానం రోజున 4.15కోట్లు రూపాయలు వరుసగా హుండీకి రాబడి చేకూరింది. ఇక మిగిలిన రోజుల్లో సరాసరి 3.50కోట్ల రూపాయలు వరకు ఆదాయం రావడం విశేషం. సహజంగా వేసవి సెలవులు ఏప్రిల్, మే నెలలో, ఆ తరువాత సెప్టెంబర్, అక్టోబర్‌నెలల్లో హుండీ ఆదాయం 130కోట్లురూపాయలవరకు నమోదవుతుంది. ఇక భక్తుల విషయానికి వస్తే గత నెలలో సరాసరి 23లక్షలపైగానే భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా, ఏటా వార్షిక ఆదాయం ఐదువేలకోట్లరూపాయలు పైగానే చేకూరుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కోటీశ్వరుడుగానే గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాది జులైలో హుండీ ద్వారా 139.45కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

## అందరికీ మంచి జరగాలని ప్రార్ధించాం

### -విశ్రాంత డిజిపి రాముడు



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు విశ్రాంత డిజిపి జె వెంకటరాముడు తెలిపారు. గురువారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల సిఐలు విజయకుమార్, సత్య నారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## సేవాభావంతో విధులు: తిరుమల విజిలెన్స్ వింగ్ విఎస్ఒ రామ్‌కుమార్



**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ధార్మికసంస్థలో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా తిరుమల విజిలెన్స్ వింగ్ విఎస్ఓగా నెట్టం తులసీ వెంకట రామ్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. దేవుని చెంత సేవాభావంతో తన విధులు నిర్వహిస్తానని ,స్వామివారి ఆశీస్సులతోనే తిరుమలలో పనిచేసే అవకాశం కలిగిందని తెలిపారు. వింగ్ విఎస్ఒగా నియమితులైన రామ్‌కుమార్ గురువారం ఉదయం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం తన సిబ్బందితో విజిలెన్స్ విదులు, ఆలయంలోపల క్యూలైన్లలో తనిఖీలు, భక్తులకు అంకితభావంతో, నిజాయితీతో సేవాభావ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆయన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదా శీర్వచనం అందుకున్నారు. కాగా తిరుమ లలో విజిలెన్స్ వింగ్ విఎస్ఒ గిరిధర్‌ను పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేసిన విషయం విదితమే. విఎస్ఒగా బాద్యతలు చేప్టిన రామ్‌కుమార్ గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో తిరుపతి, చిత్తూరులో ఎస్ఐ, సిఐగా, డిఎస్పీగా పలు చోట్ల సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. చిత్తూరు ఎస్‌బి డిఎస్పీగా పోలీసుశాఖలో తనదైన శైలిలో క్రిందిస్థాయి పోలీసు అధికారులతో సమన్వయంతో పనిచేశారు.

# హై వే రాబరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్!

### పదిహేడు లక్షల నగదు, ఐదు లక్షల బంగారం సీజ్!

**విజయనగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త ప్రతినిధి** హైవే రాబరీకి పాల్పడిన నిందితులను విజయనగరం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితుల నుంచి పదిహేడు లక్షల ముప్పై ఐదు వేల నగదుతో పాటు ఐదు లక్షల విలువ చేసే బంగారాన్ని సీజ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని పూసపాటిరేగ పీఎస్ పరిధిలో జాతీయ రహదారిపై 2023లో రాబరీ జరిగిందని, అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. అయితే సదరు నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని చెబుతూ ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన బియ్యం వ్యాపారి కోట్ల వంశీకృష్ణ తన ఖాతాదారుల నుంచి యాభై లక్షలు వసూలు చేసి కారులో వస్తుండగా నిందితులు విజయనగరం జిల్లా పూసపాటిరేగ జాతీయ రహదారిపై ఆయనను అడ్డగించారని తెలిపారు. నిందితులు వంశీకృష్ణ కళ్ళల్లో కారం జల్లి ఆయన వద్ద ఉన్న యాభై లక్షలు కాజేసి పరారయ్యారని ఎస్పీ జిందాల్ వివరించారు. ఈమేరకు అప్పట్లో పూసపాటిరేగ పీఎస్‌లో కేసు నమోదైందన్నారు. బాధితుడు వంశీకృష్ణ కారు డ్రైవర్ ఇచ్చిన సమాచారం మేరకే నిందితులు ఒక బృందంగా ఏర్పడి ఈ రాబరీకి పాల్పడినట్లు గతంలో నిర్వహించిన విచారణలోనే వెల్లడైందన్నారు. ఈ కేసులో కారు డ్రైవర్‌తో సహా ఆరుగురిని గతంలోనే అరెస్ట్ చేసి 5.70 లక్షలు రికవరీ చేశామన్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడు పర్లాకిమిడికి చెందిన రుద్రపంక్తి మధు దోపిడీలో దోచుకున్న డబ్బులో ఎక్కువ మొత్తాన్ని తీసుకుని పరారయ్యాడని ఎస్పీ చెప్పారు.



అప్పటి నుంచి ఇతడి కోసం గాలిస్తున్న పోలీసులకు ఎట్టకేలకు దొరికాడని తెలిపారు. తనతో ఈ దోపిడీకి పథక రచన చేసింది లాయర్ దారపు గోపాలకృష్ణ అని మధు విచారణలో తెలిపాడని,

ఈమేరకు సదరు లాయర్‌ని కూడా అరెస్ట్ చేసి అతడి నుంచి కూడా నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ జిందాల్ వివరించారు.

## రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### - మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు ముఖ్యమంత్రి అభినందనలు

**అనంతపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త బ్యూరో** మల్బరీ పట్టు గుడ్ల సాగుతో ఆదర్శంగా నిలిచిన రైతుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం మడకశిర మండలం గుండుమలలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన మల్బరీ సాగు చేస్తున్న షెడ్‌ను సందర్శించి రైతులతో మాట్లాడుతూ.. మల్బరీ సాగులో మరింత ఆర్థిక అభివృద్ధి చెంది నలుగురికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మల్బరీ సాగు రైతు జి.ఆర్. రంగనాథన్ సాగు చేస్తున్న పట్టు పురుగుల షెడ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించడం చెపూప్పలేనంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గత 15 సంవత్సరాల నుంచి మా కుటుంబం తన తండ్రి సాయంతో మల్బరీ సాగును జీవనోపాధిగా ఎంచుకుని రెండున్నర ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నామని అన్నారు. 2022లో



మల్బరీ సాగు రైతులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పట్టు పరిశ్రమ శాఖ ద్వారా 58:24 వస్తీర్ణంతో పట్టుపురుగుల పెంపకపు షెడ్డును నిర్మించుకొని పట్టు పురుగుల గుడ్ల పెంపకాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మల్బరీ తోటను రెండు బాగాలుగా చేసుకొని 300 చొప్పున పట్టు గుడ్లు పెట్టుకొని 260 కేజీల వరకు పట్టు గుడ్లను పొదిగించి కెజికి సుమారు 400 నుంచి 450 వరకు ధర పొంది ప్రతి పంటకు సుమా రుగా 90 వేల వరకు ఆదాయం పొందు తున్నా నని అన్నారు.

PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(ORDER 5, rule 20 of the Code of Civil Procedure)
In the court of Sh. Vidya Prakash
District Judge, (Commercial Courts-02)
Room No. 25, Patiala House Courts, New Delhi
Case No. : TM-02/2022
Suppletek Industries Pvt. Ltd.
Versus
Rayvar Tek Associates
To,
1. Ravyar Tek Associates, Proprietor Sambasiva Rao Velivolu, Address-49-47-4/5, Santinivas Santipuram Vishakhapatnam, Visakhapatnam, Andhra Pradesh Also at : D.No. 10-5-11, Sri Pujitha Complex, Valtair, Main Road, Hyderabad-530002, Telengana
WHEREAS above named PLAINTIFF has instituted a commercial suit against you. You are hereby summoned to appear before this court in person or by a pleader on 14.08.2024 at 10:00 AM to answer the same. The written statement must be filed within thirty days from the date of receipt of the summons. You are to also file affidavit of admission/denial of the documents filed by the plaintiff with written statement.
It is made clear that any unjustified denial of documents and delay in the time lines may lead to an order of costs against the concerned party.
Take notice that, in default of your appearance on that day before mentioned, the suit will be heard and determined in your absence.
GIVEN under my hand and the seal of the Court, this 14th day of June, 2024.
Sd/
District Judge, (Commercial Courts-02)
Seal Patiala House Courts, New Delhi

## ప్రభుత్వ విజిలెన్స్ దర్యాప్తు వేళ టిటిడి ఇంజనీర్లు బదలీలు


### - ఆంతర్యమేమిటనే అనుమానాలు

**తిరుమల,ఆగస్ట్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో...ధర్మకర్తలమండలి, ఉన్నతాధికారుల పాలనలో భారీగా నిధులు ఇంజనీరింగ్ పనులకు మళ్ళించి, కమీషన్లు దండుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో టిటిడిలో ఇంజనీర్ల బదిలీలు ఆసక్తికరంగా మారింది. మూడునెలల కాలంలో వేలకోట్ల రూపాయలు ఇంజనీరింగ్ విభాగంకు మళ్లించి నిధులు దుర్వినియోగం, అక్రమాలు అవినీతి జరిగాయనేది ఆరోపణలు. ఈ ఆరోపణలతో టిడిపి కూటమి ప్రభుత్వం విచారణకు ప్రభుత్వ విజిలెన్స్‌కు ఆదేశించింది. ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు ఆధారాలను సేకరించారు. దర్యాప్తు ఒకొలిక్కి వస్తున్న తరుణంలో ఉన్నఫళంగా ఇంజనీర్లను పూర్తిగా ప్రక్షాళన చేయడం,

వారిని ఒకచోటునుండి మరో చోటుకు బదిలీ చేస్తూ గురువారం సాయంత్రం టిటిడి ఇఒ శ్యామల రావు ఉత్తర్వులు జారీ చేశారు. తిరుమలలో టిటిడి ఎస్ఇ 2 ఇంజనీర్ పి.జగదీశ్వర్‌రెడ్డిని ఎస్ఇ 3స్థానంలో నియమించారు. అక్కడ సత్యనారాయణను తప్పించారు. ఇఇ డివి శ్రీహరిని డిప్యూటీ సిఇ (అడ్మిన్)గా నియమించారు.

## రైల్వే సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనంత ఎంపి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 1 ప్రభాతవార్త** అభివృద్ధిలో వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతకొన్నేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కీలకమైన అనేక ప్రజా సమస్యలను అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారా యణ అనంత ప్రజావాణిని పార్లమె ంట్‌లో వినిపించారు. బుధవారం రాత్రి పార్లమెంట్‌లో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన ఉమ్మడి అనంతపురం, రాయలసీమ జిల్లాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక రైల్వే సమస్యలను పార్లమెంట్ ద్వారా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. తన నియోజకవర్గం ఓలని గుంతకల్లు పట్టణంలో అధిక భాగం రైలు మార్గాలతో ఉన్నందున ప్రజలు అనేక ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా ధర్మవరం గేట ; కసాపురం బ్రిడ్జ వద్ద అండర్ పాస్‌లు, రైల్వే ట్రాక్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి ఉన్నందు వల్ల విద్యార్థులు దాదాపు 3 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. అక్కడ కనీసం ద్విచక్ర వాహనాలు (టూవీలర్స్) వెళ్లే విధంగా ఒక అండర్ పాస్‌ను నిర్మించాలన్నారు. బళ్లారి గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ ఓ బి) నిర్మించాలని కోరారు. గుంతకల్లు -బెంగుళూరుల మధ్య పగలు రైలు సర్వీసులను నడపాలని తద్వారా గుత్తి, అనంతపురం, ధర్మవరం, హిందూపురం వాసులకి అనుకూలంగా ఉంటుందన్నారు. కావున ఈ మార్గంలో కొత్త రైలుని ప్రవేశపెట్టాలని కోరారు. ప్రస్తుతం సికింద్రాబాద్-కర్నూలు-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే తుంగభద్ర ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు వరకు పొడిగిం చాలని కోరారు. అనం తపురం జిల్లా బాగా వెనుకబడిన ప్రాంతం కాబట్టి రైల్వే మంత్రి కొంచెం ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కువ అవ కాశాలు ఇవ్వాలని కోరారు. అనంతపురం జిల్లా లో హార్టికల్చర్ పెద్ద ఎత్తున ఉన్నప్పుడు కిసాన్ ట్రైన్స్ నడిచేవి, వాటిఇని పున:ప్రవేశ పెట్టాలని కోరారు. కరోనా విపత్కర పరిస్థితు ల్లో రద్దు చేసిన విజయవాడ- బెంగుళూరు కంటోన్మెంట్- విజయవాడ సహా రద్దు చేసిన పాసింజర్ రైళ్లను పునరుద్దరించాలని కోరారు.



పార్లమెంట్‌లో రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఉమ్మడి అనంతపురం జిల్లా రైల్వే సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న ఎంపి అబికా లక్ష్మినారాయణ

## పవన్ పరువు తీసిన కేంద్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఏపీలో పిల్లల మహిళలు మిస్సింగ్ కేసులపై లోక్‌సభలో బండి సంజయ్ సమాధానం పవన్ కళ్యాణ్ ఏపీలో జగన్‌పై చేసిన ఆరోపణలు అన్నీ అబద్దం అని తెలిపోయింది. ఏపీలో 30వేల మంది మహిళలు మిస్ అయ్యారు అని చేసిన ప్రచారం మొత్తం అబద్దం అని తేలింది. జగన్‌పై చేసిన ఆరోపణలు అబద్దం అని పార్లమెంట్ సాక్షిగా తెల్చిన కేంద్ర హోంశాఖ. టీడీపీ ఎంపీల ప్రశ్నలకు కేంద్రమంత్రి స్పష్టం చేసిన బండి సంజయ్ చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక కూడా అవే ఆరోపణలు చేసి హోంమంత్రి అని తెలిపారు.

## ఏయూ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

**ఏయూ అభివృద్ధి నిధులలో ఆలస్యం -ఏపీ కేంద్ర విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి -కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులు -రెల్లి గ్రామంలో గిరిజన విశ్వవిద్యాలయం ఉంటే మరిన్ని ప్రయోజనాలు : విశాఖ ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి**

విశాఖపట్నం, ప్రభాతవార్త

విశాఖ ఎంపీ శ్రీభరత్ విశాఖలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏయూ అభివృద్ధికి కావలసిన నిధులను తక్షణం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మొదటి దశకు ఇప్పటికే విడుదల కాకపోయిన రూ.150కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉందని రెండవ దశకు అదనంగా రూ. 400కోట్లు కావాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ నిధులను త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆం ధ్రప్రదేశ్ విభజన చట్టం కింద ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధుల అవసరాన్ని కూడా ఆయన ఈసందర్భంగా ప్రస్తావించారు. ప్రాంతీయ గిరిజన విద్యలో కీలకపాత్ర పోషించనుతున్న ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మరియు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ యానికి ప్రత్యేక సవాళ్ళను అధిగమించడానికి వాటి లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రత్యేక దృష్టిని సారించాలని ఆయన కోరారు. ప్రస్తుతం కేంద్ర గిరిజన విశ్వవిద్యాల యంలో తగిన సౌకర్యాలు లేకుండా నిర్వహణ జరుగుతున్నట్లు అయినప్పోర్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన రెల్లి గ్రామం విశాఖపట్నానికి సమీపంగా ఉన్నందువల్ల విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, ఫ్యాకల్టీ నియామకానికి మెరుగైన అవకాశాలు వంటి అనేక ప్రయోజనాలు ఉండేవి అని ఆయన పేర్కొన్నారు. విద్యా బడ్జెట్ కేటాయింపులను పెంచినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర విద్యాలయాల బడ్జెట్ 11.22శాతం పెరగడం ద్వారా విద్యా నాణ్యత మౌలిక సదుపాయాలను మెరుగు పరచడా నికి బలమైన కట్టుబాటును ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అదనంగా కేంద్ర విశ్వవిద్యాలయాల బడ్జెట్ 38.16శాతం పెరిగినప్పటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయాల కోసం కేటాయింపులు కేంద్ర విశ్వవిద్యాలయాల మద్దతు కింద పొందుపరచబడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సంస్థలు తమ కీలక విద్యా మిషన్లను కొనసాగించడానికి అవసరమైనవనరులు నిధులను పొందడాన్ని నిర్ధారించుకోవాల్సిన ఆవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

## మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తిప్పల కుటుంబ సభ్యులు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని గురువారం తాడేపల్లి నివాసంలో జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే గాజువాక లోకల్ హీరో ఉత్తరాంధ్ర డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి,కుటుంబ సభ్యులు తిప్పల దేవన్‌రెడ్డి,74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, కార్పొరేటర్ ఇమాన్, గుడివాడ అమాష ఊరు కుటి రామచంద్రరావు కలిశారు. అనంతరం ఆయన తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి లతో భవిష్యత్తు కార్యాచరణ గురించి తెలియజేశారు ఈనేపథ్యంలో విశాఖ కార్పొరేటర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు అధైర్యపడవద్దని భరోసా కలిగించారు. తిరిగి భవిష్యత్తులో మన పార్టీ అధికారంలోకి వస్తుందని వివరించారు.

## బాబు పరిపాలన-రాష్ట్ర పురోగతిపై సదస్సు

**విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతలో..**

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

దశపల్లాలో బాబు పరిపాలన రాష్ట్ర పురోగతి అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్నారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అభివృద్ధి తంగంలో తొక్కి, స్వప్రయోజనాలకు ప్రాధాన్యతం ఇచ్చారని అన్నారు. ప్రజలకు అనుకూలంగా పరిపాలన చేయాలని లేదంటే అధోగతి తప్పదని ప్రజలకు మంచి పాలన అందించాలని దీనికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం చేయాలని కోరారు. సీఎం నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పాలన అద్భుతంగా ఉందని కొనియాడారు నూతన సంస్కరణలు చేస్తారని ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కూటమి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గతంలో వైసీపీ పరిపాలనతో విసిగి పోయిన ప్రజలు తెలుగుదేశం జనసేన బిజెపి కూటమికి జై కొట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడి 50రోజులు పూర్తి అయిన సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన రామ్‌ని అభినందించారు కార్యక్రమంలో పెద్దలకు దాడి వీరభద్రరావు మేధావులు వివిధ రంగాలలో నిష్ణాతులు పాల్గొన్నారు.

## ఉక్కులో భద్రత విభాగం, అధిపతి నిర్లక్ష్యం విడనాడాలి : అగనంపూడి ప్రభాకర్

అగనంపూడి, ఆగస్టు 1, ప్రభాతవార్త

విశాఖ ఉక్కులో ఎలాంటి ప్రమాదం జరిగినా ఉక్కు భద్రత పై సమగ్ర నివేదికను కర్మాగార శాఖకు అందివ్వాలి అలాగే ఉద్యోగుల పరికరాలు, పరిసరాల భద్రత మెరుగుపరచే విధంగా భద్రతా ప్రమాణాలు ఉద్యోగులు అందరూ పాటించేలా చూసుకోవల్సిన బాధ్యత వంద శాతం ఈ భద్రతా విభాగంలే అయితే హెచ్ ఓ డి భద్రతా విభాగం వారిని ఉక్కు ఉన్నత యాజమాన్యం ఇతరికి గుర్తి దారులు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు దీంతో ఎలాంటి ప్రమాదం జరిగినా కనీసం తెలియ పర్చడంలేదు, తెలియ పరచినా తేలికగా తీసుకోవడం పరిపాటిగా మారింది ఇలాంటి స్థితిలో ఒక గుర్తింపు కార్మికుడికి నడుము విరిగి ఆందోళనకర పరిస్థితిమైన ఉక్కులో రికార్డులు లేవు, ఆఖరికి ఒక ఉక్కు సింటర్ ప్లాంట్‌లో అధికారి ప్రమాదంలో 2017మరణించినా సేఫ్టీ కమిటీ వేసి ప్రమాద కారణం గుర్తించలేదు. అలాగే 2020లో ట్రాఫిక్ పార్మన్ ప్రమాదంలో మార్ణించినా కారణం గుర్తించలేదు కర్మాగార శాఖకు తెలియపరచలేదు. అంటే ఐదంతా కార్మికుల భద్రత చూడాల్సిన విభాగంలోనే జరుగుతోంది తెలియడం లేదు. దాని వల్ల అనేక మంది మరణించిన వారి కుటుంబ గాయల పాలైనా కార్మికులు వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. జీవిత గొల్లపల్లి సన్యాసిరావు తృటిలో చావు తప్పి కళ్ళు నలిగిన సరసుడు తాజా ఉదాహరణ గుర్తేదారు. ఈ ఎవేఐ ఉంది కదా అని యాజమాన్యంకి కూడా చెప్పి ఆందుబాటులోకి రావడం లేదంటే సేఫ్టీ విభాగం దొర్లు తనం కనబడుతుంది ఈ విషయంలో కార్మాగార శాఖ అధికారులు చట్టం ను కఠినంగా అమలు చేయ్యాలని సిఐఎన్‌టియు కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మైది రామ చంద్రరావు, పట్టా రామ అప్పారావు శరగడం రామారావులు కోరారు.

## కూనవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.. 97.45 శాతం పంపిణీ

కూనవరం, ఆగస్టు 1, (ప్రభాతవార్త)

కూనవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 97.49 శాతం పంపిణీ చేసినట్టు స్థానిక ఎంపీడీఓ లక్ష్మారెడ్డి తెలిపారు. మండలంలోని 11 సచివాలయాల సిబ్బంది ద్వారా ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండలంలో మొత్తం 3965 పింఛన్లు ఉండగా తొలిరోజున 3865 పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. మిగతా సిబ్బంది సచివాలయ సిబ్బందికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం గమనార్హం.

## సీ క్యాడెట్ కార్ప్స్‌లో ప్రవేశం


విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



విశాఖ యూనిట్‌లోని సీ క్యాడెట్ కార్ప్స్‌లో 10నుంచి 12సం.ల మధ్య (ఆగస్టు 1 2012నుంచి జూలై 31 జూలై 2014 మధ్య జన్మించిన) 5,6వ తరగతి చదువుతున్న పాఠశాల పిల్లలకు ఆంగ్లం లో పని చేస్తున్న బాలబాలికల కోసం అడ్మిషన్లు ఆహ్వా నింద బడ్డాయి. 7ప్రమాణాలు దరఖాస్తు ఫారమ్ లు ఎస్ సీసీ సర్వర్‌స్ కమాండ్ స్విమ్మింగ్ పూల్ వద్ద ఆగస్టు 4 2024 ఆదివారం ఉదయం 8నుంచి 11గంటల వరకు అందు బాటులో ఉంటాయి. దరఖాస్తు ఫారమ్‌లను సేకరించేటప్పుడు అభ్యర్థులు తల్లిదండ్రులు ఆయ్యే ఫోటో ఐడి ప్రూఫ్ స్టడీ సర్టిఫికేట్ పుట్టిన తేదీ, ఆధార్‌కార్డును సమర్పిం చాలి సరిగ్గా పూరించిన దరఖాస్తు ఫారమ్‌లను అదే వేదిక వద్ద 11ఆగస్టు 24, ఆదివారం ఉదయం 8నుంచి 11గంటల వరకు సమర్పించాలి వ్రాత పరీక్ష ఫిజికల్ టెస్ట్ మౌఖిక పరీక్ష 18ఆగస్టు 24ఆదివారం జరగుతుంది అభ్యర్థులను ఎంపిక చేయడం కోసం నిర్వహించబడతాయి ఎంపిక కోసం స్వచ్ఛంగా పిల్లలందరూ తమన స్కూల్ యూనిఫాంలో ఉండాలి సూచించిన ప్రదేశంలో తల్లిదండ్రులతో కలిసి ఉండాలి. ఎంపికైన అభ్యర్థుల కోసం కాల్ లెటర్లు సెప్టెంబర్ 8 24న లేదా అంతకు ముందు వారి కరస్పాండెన్స్ చిరు నామాకు పంపబడతాయి. 2024బ్యాచ్ కోసం శిక్షణ ట్యాచ్ 15, సెప్టెంబర్‌న ప్రారంభమవు తుంది. సీ క్యాడెట్ కార్ప్స్ అనేది 10నుంచి 12సంవత్సరాల మధ్య వయస్సు గల యువ బాలబాలికలకు శిక్షణ నిచ్చే స్వచ్ఛంద యువజన సంస్థ స్క్వాడ్ డ్రిల్ రైఫిల్ డ్రిల్, రైఫిల్, షూటింగ్ స్విమ్మింగ్ బోట్ పుల్లింగ్ బ్యాండ్ సెమాఫోర్ రిగ్గింగ్ సీమాన్‌షిప్, మెడిట్రైనింగ్ ప్రతి ఆదివారం ఉదయం 7.30నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అందించబడతాయి. వారికి రక్షణ దళాల గురించి అంతర్దృష్టిని అందించడానికి, తరువాత జీవితంలో అదే వృత్తిగా తీసుకోవడానికి శిక్షణ ప్రత్యేకంగా సహాయపడుతుంది.

## సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఆగస్టు 1,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంలో భాగంగా నిరుపేద వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులు దయాలసిస్ రోగులకు సామాజిక పింఛన్లు ను అందించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ 41వ వార్డు పోస్ట్ ఆఫీస్ వీధి నెహ్రూ యన్ కాలనీలోని సచివాలయం నెంబర్ 1086319పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈసందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకంలో భాగంగా సామాజిక పింఛన్లను నిరుపేద వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులు దయాలసిస్ రోగులకు ఈ పథకం ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జ్ఞానాపురంలోనే ఎర్రిగెడ్డను పరిశీలించి కాలువలో పూడికలు ఫ్లోటింగ్ మెటీరియల్ అధికంగానున్నందున వాటిని ఎప్పటికప్పుడు అదుపు చేసేందుకు వర్షాలు చేపట్టాలని జ్ఞానపురం చుట్టు పక్కల నుంచి వర్షపునీరు ప్రధాన ఘాట్‌లో చేరుతున్నందున దానికి శాశ్వత పరిష్కారం కొరకు వర్షాలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ వినయ్‌గురుకాల ఆదేశించారు. ప్రస్తుత వర్షాలు విరివిగా పడుతున్నందున స్ప్రే దమోలియా క్యాంపెయిన్ అతిసార వ్యాధి డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అలాగే దోమల వృద్ధి చెందకుండా అవగాహన సదస్సులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ ఆదేశించారు. ఈపర్యటనలో 5వ జోనల్ కమిషనర్ శివప్రసాద్ కృష్ణ కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్య రాజు ఏఎంఓహెచ్ డా.సుశీల్‌కుమార్ ఏసిపి వెంకట్రావు ఏపీడీ పద్మావతి రెవెన్యూ ఆఫీసర్ బాబూరావు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగసాయి నాటక సంఘం వార్షికోత్సవ వేడుకలు

**తనికెళ్ళ భరణికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం**

జగదాంబ,ఆగస్టు 4,ప్రభాతవార్త

రంగసాయి నాటక సంఘం 14వవార్షికోత్సవ వేడుకలు గురువారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి. సంఘం వ్యవస్థాపకుడు బాదంగీరసాయి అధ్యర్యంలో నిర్వహించారు. బాదంగీర సాయి మాట్లాడుతూ నాటక రంగ ప్రోత్సాహమే లక్ష్యంగా 2010 ఆగస్టు 1వ తేదీన ర్షతారంభమైన రంగసాయి నాటక సంఘానికి 14సం. ప్రయాణంలో నాటక రంగానికి ఎనలేని సేవలు అందించిందన్నారు. ఎన్నో ప్రయోగా త్మక నాటకాలు, నాటికలు, నటుశిక్షణా శిబిరాలు, పుస్తకావిష్కరణలు, సురభి హైరాణీక పద్యనాటకాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ఈ పరంపరలో వెండితెరకే అభరణంగా వెలుగొందుతున్న రంగస్థల నటులు, రచయిత, సినీ దర్శకులు, మాన్యశ్రీ తనికెళ్ళ భరణికి 'రంగసాయి జీవన సాఫల్య పురస్కారాన్ని అంద చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినీ రచయిత, సినీ దర్శకుడు తనికెళ్ళ భరణికి జీవన సాఫల్య పురస్కార ప్రదానం చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రంగస్థల ప్రముఖులను మరో ఐదుగురిని ఎంపికచేసి రంగసాయి థియేటర్ అవార్డును ఈ సంవత్సరం నుండి ప్రవేశపెట్టింది. ఈ తొలి పురస్కారాలను ప్రముఖ దర్శకుడు ఎం.ఎం.భాష్యా, యువ నటుడు వి.సతీష్‌కుమార్, నాటకప్రోత్సా హకులు పరిషత్తు నిర్వ హకులుబల్లెం వెంకటరామారావు, పౌరాణిక రంగస్థల నటీమణి శె.మంగాదేవి, అతిచిన్న వయసు నుండి పౌరాణిక పాత్రలను ధరించి తనకంటూ ఒ ప్రత్యేక గుర్తింపు పొంది ర్షతిష్టకు నంది పురస్కారాన్ని అందుకున్న చిరంజీవి బాలకి రితీష్‌వందేలకు ఈ అవార్డును అందజేసారు.మరొక ప్రయోగంగా పది సంవత్సరాలలోపు బాలబాలికలచే 'సంక్షిప్తభారతం) అనే పౌరాణిక ఏకపాత్రలేకంకోసిను ప్రదర్శించారు. ఈనాటిక రచననీనియర్ జర్నలిస్ట్ కలసరత్నాగరం ఆయన సోమయాజుల జోగారావు, దర్శకత్వం గంటిసీతామహాలక్ష్మి, పర్యవేక్షణ నవ రసమూర్తి వ్యవహరించారు. వివిధ రంగాలకు చెందిన పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు ఎస్.నాగేశ్వరరావు (ఎన్ఎస్ఆర్),నవరసమూర్తి,నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగుళ్ళ ప్రాంతవాసులకు డబుల్‌బెడ్ రూమ్‌ల నిర్మాణంకై కృషి

జగదాంబ,ఆగస్టు 4,ప్రభాతవార్త



ఏడుగుళ్ళ ప్రాంతం నివాసులను ఆదుకుంటా నని దక్షిణ నియోజ కవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డా.కందుల నాగరాజు తెలిపారు. ఆ ప్రాంత వాసులు కందులనాగరాజును నేరుగా కలిసి తమ 'సొంత ఇంటి కలను' నెరవేర్చాలని ఆయనకు వినతిపత్రం ద్వారా విజ్ఞప్తిచేసారు. డా.కందులనాగరాజు మాట్లాడుతూ దశా బ్దాలు పైగా నగరంలో ఏడుగుళ్ళప్రాంత వాసులు నేటికీ సమస్యలతో సతమతమవుతు సమస్యలతో ఉన్నారన్నారు.విశాఖ నగర నడిబొడ్డున ఉన్న ఈ ప్రాంతవాసులకు సదుపాయాలు లేక అవస్థలుపడుతున్నారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిందని, ఖచ్చితంగా వీరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.జిప్లస్ ఒక్క నిర్మాణం చేపట్టి అందులో ఒకొక్కరికి డబులెబెడ్‌రూమ్ ఫ్లాట్లు మంజూరుచేసేందుకు తనవంతుగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత అధ్యక్షులు నాగేంద్ర,దుర్గాప్రసాద్, సిపిఐ బుజ్జి, శాలవాహన, జనసేన పార్టీ యువనాయకులు , 32వ వార్డు ఇన్‌చార్జ్ కందుల బద్రీనాథ్,కందుల కేదార్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిది..

**ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందదాయకంగా గడపండి -జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్**









విశాఖపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త

ప్రతీ ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిదని, ఉద్యోగ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందదాయకంగా కుటుంబంతో గడపాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సుదీర్ఘకాలం జీవీఎంసీలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అధికారులను, ఉద్యోగులను సన్మానించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరని, ఉద్యోగ విరమణ ఒక కుదుపు లాంటిదని, ప్రతీ ఉద్యోగి రోజులో 80 శాతం తమ సంస్థ కొరకు పని చేస్తారని నేటితో అవి ఖాళీ అయిపోయినందున వారికి ఒక విధమైన షాక్ లా అనిపిస్తుందని, ఇకపై వారు వారి కుటుంబ సభ్యులతో ప్రతీ రోజూ ఆనందదాయకంగా గడపాలని తెలిపారు. మనమంతా ఒకే కుటుంబంలా మంచి మానవ సంబంధాలతో ఒకే చోట విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్యోగ విరమణ చేసిన నాటికి మీ పెన్షన్‌లో మీరు నిర్వర్తించే పనిని మరొకరికి నేర్పించి, స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. మన కుటుంబంలాంటి సంస్థ నుండి ఒక మనిషి శాశ్వతంగా వెళుతుంటే వారిని తగిన విధంగా గౌరవించడం మన సాంప్రదాయమని కమిషనర్ తెలిపారు.నేడు ఉద్యోగ విరమణ పొందిన వారిలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి .రవి కృష్ణంరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు కె.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ బాబు, జి.చక్రవర్తి, మజ్దూర్ పి. పెద్ద అప్పారావు, పీహెచ్ వర్కర్లు అప్పారావు, కనకమ్మ, సముద్రం రాజు, బాల్యం టీచర్ సుశీల, ఎం టి ఎస్ శ్రమరాజంకలను కమిషనర్ దుశ్శాలువతో, పూలమాల, జ్ఞాపికతో సత్కరించారు. వారికి అందవలసిన ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును 24 లక్షలను అందించి కమిషనరు అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమం లో అదనపు కమిషనర్లు డా.వై శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పిడియుసిడి ఫణిరామ్, ఎ.ఐ పి.పద్మజ, జెమ్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎ.అప్పలరాజు, ఎ.అప్పలనాయుడు, సన్యాసిరావు, రియాజ్ పాల్గొన్నారు.

## కొండవాలు ప్రాంతాలలో శిధిలావస్థ ఇళ్లను గుర్తించండి.

**జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**





విశాఖపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త

అధిక వర్షాలు దృష్ట్యా నగరంలో గల కొండవాలు ప్రాంతాల నందు శిథిలావస్థలోనున్న ఇళ్లను గుర్తించి , ప్రమాదాలకు గురి కాకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే దిశగా సర్వే నిర్వహించి ప్రణాళికలను సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్,ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్ లతో కలసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం నందు ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, యుసిడి అధికారులు, జోనల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధిక వర్షాల దృష్ట్యా, నగరం లో గల కొండవాలు ప్రాంతాల నందు శిథిలావస్థలోనున్న ఇళ్లను గుర్తించేందుకు వెంటనే ప్లానింగ్ ,ఎమినిటీస్ కార్యదర్శులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సర్వే నిర్వహించాలని, ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా వారిని అప్రమత్తం చేయాలని, ప్రమాదాలు సంభవించినపుడు ప్రజలకు ఆశ్రయాలు కల్పించేందుకు తాత్కాలికంగా ముందస్తుగా రిహాబిలిటేషన్ కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. అలాగే కొండవాలు ప్రాంతాల్లో నివాసాలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో సర్వే చేసి, నివాసితులు ప్రమాదాలకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన అవసరమగు రక్షణ గోడలు ,ఇతర రక్షణ చర్యలు, ప్రత్యామ్నాయ దిశగా శాశ్వత పునరావాస ఆశ్రయాలు ఏర్పాటు కు ప్రణాళికలను, రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు గుర్తించి అవసరమగు వాటి కల్పన కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను జీవీఎంసీ యంత్రాంగం అప్రమత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధుల వారి వారి ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కొరకు మౌలిక సదుపాయాల కల్పనకై సూచిస్తున్న ప్రతిపాదనలను అనుగుణంగా, ముందస్తుగా అధికారులు సర్వే నిర్వహించుకోవాలని, అలాగే ఎన్ని రోడ్లు ఎంత విస్తీర్ణంలో వేయడం జరిగిందో లాంటి తదితర చెక్ లిస్టును తయారు చేసుకుని ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లయితే తగిన ఖర్చును నియంత్రించుకోగలమని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలో ఎటువంటి లోటుపాటులకు లేకుండా సచివాలయాల, కార్యదర్శులు పనితీరుపై పర్యవేక్షణ నిర్వహించాలని పెట్టినందుకు ఇంకేం కార్యక్రమాల నిమిత్తం కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో పిడి యుసిడి ఫణి రామ్, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, జె.విజయలక్ష్మి, ఆర్.జి.వి.కృష్ణ, బి.సన్యాసినాయుడు, హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు సాంసన్ రాజు, రామ్మోహన్ రావు, వేణుగోపాల్, గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిసిపిలు, ఏసీపీలు, ఏపీడీలు పాల్గొన్నారు.

## నేడు జీవీఎంసీ 2, 3, 4, 5, 8 జోన్లలో పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త

జీవీయంసీ నరవ నీటి శుద్ధి కేంద్రము నందు ఉదయం 09.00 నుండి మధ్యాహ్నం 02.00 గంటల వ్యవధిలో 11 KV / 33 KV విద్యుత్ మరమ్మత్తులు నిమిత్తం తే.02.08.2024 దిన (శుక్రవారం) నీటి సరఫరాకు పంపింగు అంతరాయం కలుగుట వలన మంచినీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఆ సమయములో ఈ దిగువ తెలిపిన ప్రాంతములకు మంచి నీటి సరఫరాకు అంతరాయము కలుగునని జీవీఎంసీ కార్య నిర్వాహక ఇంజనీరు (నీటి సరఫరా) ఎస్.శేఖర్ పత్రికా ప్రకటన ద్వారా గురువారం తెలిపారు.కావున ప్రజలకు ప్రాణాంతకరలై కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరారు. అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగునని తెలిపారు. నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన నగర ప్రజలు టి.ఎస్.ఆర్. 8297652049, బ్లాక్-7 (9494915740), ఎంవాద్ (6309860485) గం% బ్లాక్-22 (9848308813) సహాయక ఇంజనీర్ల ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసినదని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

కూనవరం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల అల్లూరి జిల్లా కూనవరం మండలంలో రాజకీయ పక్షాలు ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. 30సం.ల ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం, ప్రధాని మోడీ చొరవ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృషి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చట్ట సభలో చంద్రబాబు తీసుకొచ్చిన చట్టం వల్ల తీర్పుకు బలాన్ని ఇచ్చిందని బిజెపి రాష్ట్ర నాయకులు నోము రామారావు, బిజెపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, నాయకులు కరక పవన్, కాటం దొరయ్య తదితరులు తీర్పును స్వాగతిం చారు. అలాగే కూనవరం మండలంలో కూనవరం, కాచవరం గ్రామాల్లో ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల స్వాగతిస్తూ స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోడీ, పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు, మాకపాక శ్రీను, గద్దం శ్రీను, మచ్చా రామకృష్ణ, హెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ గుడివాడ అనూష దంపతులు

గాజువాక,ఆగస్టు01,ప్రభాతవార్త:



ఏపీ మాజీ సి.యం. వైయస్‌జగన్మోహన్‌రెడ్డిని జీవీయం సీ 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, భర్త వార్డు వైకాపా అధ్యక్షుడు గుడివాడ లతీష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తాడేపల్లిలో జగన్మోహన్‌రెడ్డి క్యాంపు ఆఫీస్‌లో కలిశారు. త్వరలో జీవీయంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో దిశ నిర్దేశం చేసేందుకు సి.యం.ని కలవాలని పిలుపు రావడంతో సి.యం.ను కలి సామని గుడివాడ లతీష్ దంపతులు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై ప్రణాళికలు రచించుకోవాలని ఆయన కలిసిన కార్పొరేటర్లకు సూచించారని,కలిసిన సందర్భంగా ఆత్మీయంగా పలకరించారని తెలిపారు.

## సాగర్ పబ్లిక్ స్కూల్ యజమాని ఇంట్లో భారీ చోరీ

**50తులాల బంగారం, లక్ష 60వేలు నగదును దోచుకున్న దుండగులు**

గాజువాక,ఆగస్టు01,ప్రభాతవార్త



సాగర్ పబ్లిక్ స్కూల్ యజమాని ఇంట్లో భారీ చోరీ జరిగింది. సుమారు 50తులాల బంగారం, లక్ష 60వేల నగదును గుర్తి తెలియని వ్యక్తులు చోరీ పాల్పడ్డారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధి జనతాకాలనీలో ఈ సంఘటన గురువారం వెలుగుచూసింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం....పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికపాలెం జీవీఎంసీ 61వ వార్డు జనతాకాలనీలో సాగర్ పబ్లిక్ స్కూల్ యజమాని రమేష్‌నాయుడు కుటుంబంతో నివాసం ఉంటున్నారు. బుధవారం మధ్య అంతస్తుకు తాళం వేసి పై అంతస్తులో నిద్రిస్తుండగా తెల్లవారి జామున తాళం వేసి ఉన్న మధ్య అంతస్తులోని ఇంట్లోకి గుర్తి తెలియని వ్యక్తులు తాళం పగలుగొట్టి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. బీరువా తలుపులు పగలగొట్టి నగదును, బంగారాన్ని దొచుకున్నారు. పాఠశాల సిబ్బందికి జీతాలు ఇవ్వడం కోసం ఉంచిన సుమారు లక్ష 60వేలు నగదు, 50తులాల బంగారం చోరీ జరిగినట్లు బాధ తులు తెలిపారు. సమాచారం అందుకున్న నేరవిభాగం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీ లించారు. సమాచారం అందుకున్న వెంటనే క్లూస్ టీంతో సంఘటన స్థలా నికి చేరుకున్నామని, ఆధారాలు సేకరించామని, ఘటనా స్థలానికి క్రైం విభాగం డిసిపి వెంకటరత్నం, క్లూస్ టీం సి.ఐ త్రివేణి, మల్కాపురం లా అండ్ ఆర్డర్ సి.ఐ. విద్యాసాగర్ పాల్గొని విచారణను వేగవంతం చేసామని, త్వరలోనే దుండగులను పట్టుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని క్రైం సి.ఐ. శ్రీనివాసరావు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్**

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఎస్సీ ఎస్టీలలోని వెనుకబడిన కులాలకు తెగలకు లబ్ది చేకూరుతుందని మాధవ్ అభిప్రాయ పడ్డారు. ఈ తీర్పు వలన ఎస్సీ ఉపకులాలయిన మాదిగ రెల్లి కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను తమ ప్రభుత్వం ద్వారా సమర్థించి సానుకూల తీర్పుకు సహకరించిన ప్రధాని నరేంద్రమోడీ కి పివియన్ మాధవ్ ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.

## జగన్ అరాచకపాలనపై ఐదేళ్ల యుద్ధం చేశా: తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్

విశాఖపట్నం,ఆగస్టు 4,ప్రభాతవార్త



వైసిపి అరాచకపాలనలో ఐదు సంవత్సరాల పాటురాష్ట్రం అన్ని రంగాల్లోను భ్రష్టుపట్టిపోయిం దని, ఆ దుర్మార్గపు పాలనను అంతంచేసేందుకు తనవంతుగా రాజీలేని పోరాటం చేసానని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 50రోజులు పూర్తయిన సందర్భంగా 'బాబుపాలన-రాష్ట్ర పురోగతి' అంశంపై సదస్సు నిర్వహించారు. తెలుగుశక్తి ఆధ్వర్యంలో దసపల్లాలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూగతంలో కనిపిని ఎరుగని రీతిలో అన్ని వర్గాల వారిని ఇబ్బందులకు గురిచేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సర్కారుపై నిరంతరం ప్రజాస్వామ్యబద్ధంగా యుద్ధం కొనసాగించానని, ఎన్నో బెదిరింపులు,ఇబ్బందులకు గురిచేసిన వైయస్ జగన్మోహన్‌రెడ్డి సర్కారుపై నిరంతరం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం చేసానన్నారు. జగన్ అరాచకపాలనను కేవలం విశాఖలోనే కాకుండా వైయస్ జగన్మోహన్‌రెడ్డి సొంతనియోజకవర్గం పులివెందులలోను, దేశ రాజధాని ఢిల్లీలో సైతం ఎండగట్టానన్నారు. ఈ పోరాట తన కోసం చేయలేదని, తెలుగుప్రజల భవిష్యత్‌కోసం చేసానినప్రస్తావించారు. ఈ క్రమంలోనే యువత మరింత చైతన్యవంతులై రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కదిలిరావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెం.1 స్థానంలో నిలపాలని నెంబర్ వన్ కావాలని తన ఆకాంక్ష అని బివిరామ్ తెలిపారు. చంద్రబాబునాయుడు సిఎంగా రాష్ట్రం అన్ని రంగాల్లోను మంచి పురోగతిని సాధిస్తుందని రామ్ ఆశాభావం వ్యక్తంచేసారు. ఇలా ఉండగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్ మంత్రి కావాలని సభాముఖంగా రామ్ తన ఆకాంక్షను తెలియజేసారు.

### అభివృద్ధిలో నా పాత్ర ఉంటుంది:ఎమ్మెల్యే వంశీకృష్ణ


విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిలో తన పాత్ర ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై ఇంకా అధ్యయనం కొనసాగుతోందన్నారు. అయినప్పటికి ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. సంతోషం ఎందుకంటే..వినాశకర జగన్ ప్రభుత్వం దారుణంగా ఓటమి చెందడమే ప్రజల సంతోషానికి కారణం అన్నారు. గత ప్రభుత్వహయాంలో వైసిపి చేయేమి లేదన్నారు. విశాఖలో మౌలిక వసతులతో పాటు ఐటీ రంగం , పారిశ్రామిక రంగాలను అభివృద్ధి చేస్తామన్నారు.

### ఆ జాతీయ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి: దాడి వీరభద్రరావు

మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్తులను తాకట్టుకు స్వీకరించిన జాతీయ బ్యాంకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ తాకట్టులో ఉన్న విక్టోరియా ఆసుపత్రిని ఒకవేళ స్వాధీనపరచేసుకోవాల్సి వస్తే రోగులను వెలుపలికి తరిమి వేస్తారా? అని ప్రశ్నించారు.

## గీతంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం


విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సాహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) డీన్ డాక్టర్ ఎస్‌పి రావు పేర్కొన్నారు. జిమ్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా గురువారం స్కూల్ ఆఫ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాలను ప్రారంభించారు. బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మొదట రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించటం తప్పనిసరి అని అన్నారు. తల్లిపాల వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుటతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాల ప్రాముఖ్యతను విడువక కుండా కొనసాగించాలని ఆయన సూచించారు. జిమ్ సర్ మెడికల్ కళాశాల డాక్టర్ విజయలక్ష్మి, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి వెంకటేషన్ ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి మాలతి, టి రత్న డి శ్రీవల్లి మెడికల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నర్సింగ్ విద్యార్థులు తల్లిపాల ప్రాధాన్యతను తెలిపే స్కిట్‌లను ప్రదర్శించారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన డాక్టర్ జహీర్ అహ్మద్

జగదాంబ,ఆగస్టు 4,ప్రభాతవార్త



వైఎస్ఆర్‌సిపి నాయకులు డాక్టర్ సిఎం జహీర్ అహ్మద్, వాల్టేర్ రాయల్ రౌండ్ టేబుల్ సంస్థ ఆంధ్ర, తెలంగాణ (ఉమ్మడి రాష్ట్రాల) చైర్మన్ మక్సూద్ అహ్మద్‌లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 2 ఆగస్టు, 2024




## ఏయూ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

-ఏపీ కేంద్ర విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి
- అలాగే కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయాలకూ..
- రెల్లి గ్రామంలో గిరిజన విశ్వవిద్యాలయం ఉంటే మరిన్ని ప్రయోజనాలు
- లోక్‌సభలో విశాఖ ఎంపీ శ్రీభరత్ విజ్ఞప్తి



4లో

## జగన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తిప్పల కుటుంబ సభ్యులు



4లో

## దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు..

- జోన్ ప్రధాన కార్యాలయానికి 52 ఎకరాలెందుకు ...
ఎంపిలకు తప్పుడు సమాచారం ఇస్తున్న డిఆర్ఎం ...
- ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు అవకాశాలున్నా .. రైల్వేశాఖ వెనకడుగు
-రైల్వేబోర్డుపై వాల్తేరు డివిజన్ డిఆర్ఎం ఒత్తిడి తేవాలంటున్న స్థానికులు

# మోకాలడ్డుతున్న వాల్తేరు డివిజన్ అధికారులు?




జ్ఞానాపురం , ఆగస్టు 1, ప్రభాతవార్త

దక్షిణ కోస్తా రైల్వే జోన్ అడుగు ముందుకు ... రెండడుగులు వెనక్కు పడుతున్నాయి. ఏపి విభజన నేపద్యంలో ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు జరిపే తీరు ఆగమ్య గోచరంగా మారింది. వాల్తేరు డివిజన్ రైల్వే అదికారులు దక్షిణ కోస్తా రైల్వే జోన్ కోసం ఎలాంటి ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపలేదని తెలుస్తుంది. జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అవసరమైన భూమిని రైల్వే ఎందుకు మంజూరు చేయలేకపోతుంది. విశాఖలో జోన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలు రైల్వే వద్ద ఉన్నప్పటికీ డిఆర్ఎం, ఇతర అధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. గతంలో రైల్వే మంత్రి విశాఖ వచ్చిన నేపద్యంలో డిఆర్ఎం కార్యాలయానికి వెనుక జోన్ ప్రధాన కార్యాలయానికి అవసరమైన స్థలం అందుబాటులో ఉందని చెప్పిన డిఆర్ఎం మళ్లీ మాటమార్చడం వెనుక ఏదో దురుద్దేశం ఉన్నట్టు కనిపిస్తోంది. బిఆర్‌టిఎస్ రహదారి విస్తరణలో రైల్వే కోల్పోయిన స్థలానికి బదులుగా ఆరిలోవలో 52 ఎకరాల స్థలం ఇచ్చేందుకు జీవియంసి అప్పటి వైఎస్సార్ ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు తెలుస్తుంది. ఈ 52 ఎకరాలు వచ్చే వరకు రైల్వే జోన్ ఊసెత్తకుండా తాత్సారం చేస్తోంది. జీవియంసి నుంచి ఎలాగైనా 52 ఎకరాలు ఆరిలోవలో పొందేందుకు రైల్వే ఉన్నతాదికారులు జోన్‌ను పావుగా వాడుకుంటున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి రామ్మోహన్ నాయుడు విశాఖ జోన్ కోసం ప్రస్తావిస్తే రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాలు మంజూరు చేయకపోవడమే జోన్ ఏర్పాటుకు అవరోదంగా సమాదానం వచ్చింది. ఎంత దారుణమంటే ... జోన్ ఏర్పాటుకు అవసరమైన ప్రధాన భవన నిర్మాణానికి సుమారు రెండెకరాల విస్తీర్ణం సరిపోతుంది. జోన్ ఏర్పాటులో ప్రధాన భవనమే కీలకం, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బి), ఇతర సాంకేతిక అధికారుల భవనాలు తదితరాలన్నీ కూడా వేర్వేరుగా ఏర్పాటు చేసుకునే అవకాశాలున్నాయి. వాల్తేరు డివిజన్ అదికారులు విశాఖ కేంద్రంగా జోన్ ఏర్పాటు చేసేందుకు సుముఖంగా లేనట్టు బావించే పరిస్తితి ఏర్పడుతుంది. ఆరిలోవలో 52 ఎకరాలు స్థలాన్ని రాష్ట్రం రైల్వేకు ఇస్తే ఆ 52 ఎకరాలు జోన్‌కే కేటాయిస్తారన్న నమ్మకం కూడా లేదు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం స్థల సేకరణలో వచ్చిన ఇబ్బందులు తాజా కూటమి ప్రభుత్వానికి నివేదించలేదని తెలుస్తుంది. జోన్ ఏర్పాటు జరగాలంటే నేరుగా డిఆర్ఎం స్థాయి అధికారి చొరవ తీసుకోవాల్సి ఉంది. 2019 ఫిబ్రవరి 27న కేంద్రం రైల్వే దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటన చేసింది, మార్చి 8వ తేదీన కేంద్ర ప్రభుత్వం జోన్‌కు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డి)నియామకం చేపట్టింది. 2019 సెప్టెంబరులో ఈ జోన్‌కు సంబందించి డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు అందజేశారు. ఇప్పటి వరకు జోన్ పనుల్లో ఎలాంటి కదలిక లేదు. విశాఖ ఇంకా తూర్పుకోస్తా రైల్వే జోన్‌లోనే కొనసాగే పరిస్తితి ఏర్పడింది. డీపీఆర్ కేంద్రానికి అందజేసి అయిదేళ్ళు పూర్తికావస్తున్నా ఒక్క ఇటుక కూడా జోన్ విషయంలో పడకపోవడం ఇటు రాజకీయ పార్టీలు అటు వాల్తేరు డివిజన్ అదికారుల అలక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం జోన్ ప్రకటన చేసిన తర్వాత ఉన్నతస్థాయి అదికారులు రైల్వేబోర్డుతో దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలు నెరపాల్సి ఉన్నా , ఆదిశగా అడుగులు పడలేదు. ఒరిసా ఆదిపత్యంలోనే అదికారులకు సుఖంగా ఉన్నట్టు వుంది. అందుకే దక్షిణ కోస్తా జోన్ ప్రస్తావన లేకుండానే ఏళ్ళు గడిపేస్తున్నారు. జోన్ కేంద్ర కార్యాలయాలు కావాలంటే 52 ఎకరాలు కావాలంటూ విశాఖ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారు. భూమి విషయంలో కేంద్రం, రాష్ట్రం తప్పుని ఒకరిపై మరొకరు నెట్టుకుంటూ రైల్వే జోన్‌కు మోకాలడ్డుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అదికారులు దక్షిణ కోస్తా రైల్వే ప్రాజెక్టు కోసం ఉత్తరాంధ్ర జిల్లాల ఎంపిలతో చర్చించి నిదులు మంజూరు జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదికారులు మాకెందుకులే అనుకున్నంత కాలం జోన్ విశాఖలో ఏర్పాటయ్యే అవకాశాలు ఉండవు. తప్పును నెట్టుకుంటూ మరో అయిదేళ్ళు గడిపేసినా ఆశ్చర్యపో నక్కరలేదు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జోన్ ఏర్పాటుకు ఒక్కపైసాకూడా నిదులు ప్రకటించలేదంటే దీని వెనుక వాల్తేరు డివిజన్ అదికారుల ఒత్తిడి లేదనే చెప్పాలి. జోన్ ఏర్పాటుకు కావాల్సిన వసతుల కల్పన కోసం ముందుగా నివేదికలు రైల్వే బోర్డుకు పంపి ఉంటే కొంత మేరకైనా నిదులు మంజూరయ్యేవని రైల్వే వర్గాలు చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం విశాఖ కేంద్రంగా ఏర్పాటయ్యే దక్షిణ కోస్తా జోన్‌కు గ్రహణంగా మారింది. ఇప్పటికైనా అదికారుల్లో జడత్వం విడిచి పరుగు లంఘించుకోవాలి. డిఆర్ఎం చొరవ చూపిస్తే విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన నిదులు ఈ ఏడాదిలోనే వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

## పవన్ పరువు తీసిన కేంద్రం



4లో

## దసపల్లాలో బాబు పాలన.. రాష్ట్ర పురోగతిపై సదస్సు

- ముఖ్యఅతిథిగా దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరు



4లో





మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నివాసంలో విశాఖపట్నం జివిఎంసీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జివిఎంసీ 6వ వార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి లక్ష్మి ప్రియాంక మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడుతూ మీ హయాంలో కొన్ని కోట్ల రూపాయలతో 6వ వార్డులో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మన పార్టీ అధికారంలోకి వస్తుందని అందరూ ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై ..

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్




4లో



జివిఎంసి ఐదో జోన్ 41వ వార్డు పోస్ట్ ఆఫీసు వీధి సెబాస్టియన్ కాలనీలో గురువారం సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్ పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. ఈయనతోపాటు జోన్ కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, ఏఎంఓహెచ్ డాక్టర్ సునీల్‌కుమార్, ఏసిపి వెంకటరావు, ఏపిడి పద్మావతి, రెవెన్యూ ఆఫీసర్ బాబూరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విశాఖపట్నం, ప్రభాతవార్త

వార్త 4లో

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్



- ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- డిఆర్‌డిఏ పీడీ శోభా రాణి , యూసిడి పీడీ ఫణిరాం, ఇతర అధికారులు హాజరు

విశాఖపట్నం, ఆగస్టు 1, ప్రభాతవార్త

విశాఖపట్నంలో జిల్లాలో తెల్లవారుజామున 5 నుంచి ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పింఛన్ల పంపిణీ క్రతువుని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్ , డిఆర్‌డిఏ పీడీ శోభా రాణి యూసిడి పీడీ ఫణిరాం, ఇతర అధికారులు పాల్గొన్నారు. డిఆర్‌డిఏ పీడీ, యూసీడీ విడీలతో కలిసి అప్పుఘర్ జోడుగుళ్లపాలెం వద్ద లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. జిల్లాలోని అర్బన్ రూరల్ కలిపి మొత్తం లబి ్ధదారులు 1,63,210 మంది వారికి అందజేయనున్న మొత్తం నగదు రూ.70,05, 23,500 ఒకటో తేదీనే 100 శాతం పింఛన్లు పంపిణీ చేసే విధంగా జిల్లాలో చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు సుమారు 40 శాతం పంపిణీ చేసిన అధికారులు సిబ్బంది పొద్దుపొద్దునే పింఛన్లు తీసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలు పరిధిలో చురుగ్గా సాగుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు కార్యక్రమం జరి గింది. మొన్నా నిన్నా ఆయా ప్రాంతాల పరిధిలో టాంటాం ద్వారా ఆడియోల ద్వారా విస్తృత ప్రచారం చేయటం ద్వారా ఇళ్ల వద్దే అందుబాటులో ఉన్న పింఛను లబ్ధిదారులకు అందజేశారు.

పలు ప్రాంతాల్లో రాత్రివేళ

## పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

- అసాంఘిక కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిక

6లో

గిరిజన యువతకు ...

## అవసరమైన శిక్షణ ఇవ్వాలి

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం

6లో

## వినతులు స్వీకరించిన హోంమంత్రి "అనిత"...




నక్కపల్లి, ఆగస్టు, 1, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార దిశగా అడుగులేస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన పెద్ద ఎత్తున ప్రజలు నేరుగా మంత్రి కి పలు సమస్యలు వివరించారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత అధికారులకు సిఫార్సు చేశారు మండలంలోని ఉద్దండపురం మెగా వాటర్ ప్రాజెక్టుకు వెళ్లే రహదారి సక్రమంగా లేదని ఆ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ, దివానం లు కలిసి కోరగా స్పందించిన విధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్జిపాలెంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

కసింకోట ఆగస్టు, 1, ప్రభాతవార్త



మండలంలోని అంజి పాలెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు శ్రేష్టకరమని అన్నారు. మొదట ఆరు నెలల ఆపైన రెండు సంవత్సరాల వయసు వరకు తల్లిపాలు పిల్లలకు తల్లిపాలు పట్టడం వల్ల మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మనిషా మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తల్లులు పాల్గొన్నారు

## పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, ఆగస్టు, 1, ప్రభాతవార్త

స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ఆదేశాలమేరకు పెదబోదుగల్లం హైస్కూల తో పాటు అన్ని పాఠశాలల్లో విద్యా కమిటీ ఎన్నికలు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు ఈ మేరకు మండలంలోని అన్ని పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సమక్షంలో మండలంలో ఉన్న 73 పాఠశాలలకు సంబంధించిన విద్యాకమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్ తో కూడిన ఓటర్లజాబితాలను విడుదల చేశారు. ఈనెల 5 న విడుదల చేసిన ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం .8 న ఎన్నికలను నిర్వహించి ఆరోజే విద్యాకమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు లను ఎన్నుకోనున్నారు. అనంతరం ప్రమాణస్వీకారం కార్యక్రమం ఉంటుందని ఎంఈఓ. సత్యనారాయణ తెలిపారు. పాఠశాల అభివృద్ధి తోడ్పాటు నందించడం,నమోదును పెంపొందించడం,గుణాత్మక విద్య,పిల్లలు రోజువారీ హాజరును పెంపొందించడం,బాలికా విద్యను అభివృద్ధి పరచడం,డ్రాపౌట్స్ లేకుండా చూడడం,ప్రభుత్వం కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అమలుపరచడం,లో విద్యాకమిటీ పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, వేమగిరి నూకరాజు ,ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## డొంకరాయిలో సిఆర్పిఎఫ్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

మోతూగూడెం, ఆగస్టు, 1, ప్రభాతవార్త



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా డొంకరాయి గ్రామంలో ఉన్న పోలీస్ చెక్ పోస్టు వద్ద సిఆర్పిఎఫ్ పోలీస్ సిబ్బందితో డొంకరాయి ఎస్సై శివకుమార్ గురువారం నాడు వాహనాలను తనిఖీ చేశారు. జులై 28వ తేదీ నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు మావోయిస్టులు వారోత్సవాలు ప్రకటించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఉద్దేశంతో మరియు వాహనాలు తనిఖీ చేయడం ద్వారా అక్రమంగా రవాణా చేసే గంజాయిని కూడా అడ్డుకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా మోటార్ వెహికల్ చట్టంను ఉల్లంఘించిన వాహనదారులపై ఫైన్ విధించడం జరిగిందని తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు



కసింకోట ఆగస్టు, 1, ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గురువారం అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ మలసాల భరత్ కుమార్ , అనకాపల్లి జీవీఎంసి కార్పొరేటర్లు 82 వ వార్డు మందపాటి జానకిరామరాజు-సునీత,81వ వార్డు పీలా రాంబాబు-సౌజన్య, 83 వ వార్డు జాజుల రమేష్ -ప్రసన్న లక్ష్మి, కశింకోట మండలం నాయకులు మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు,భరత్ కుమార్ సోదరుడు మలసాల కుమార్ రాజా మర్యాదపూర్వకంగా కలిశారు.. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మరియు ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు.

## ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషా దేవి

అడ్డతీగల, ఆగస్టు, 1, ప్రభాతవార్త



అడ్డతీగల మండలంలోని ఎల్లవరం, గొండోలు, నాయుడు పాకలు గ్రామాల్లోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి పాల్గొని లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మండలంలో అన్ని పంచాయితీలలో ఉదయం నుంచే పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషా దేవి మాట్లాడుతూ పేదల ముఖంలో చిరునవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులను గట్టెక్కించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వితంతువులకు ,వృద్ధులకు , దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచి ఆ మొత్తాన్ని సకాలంలో వారి ఇంటి వద్దకే అందిస్తూ తన మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్, అడ్డతీగల మాజీ ఎంపీటీసీ పుడిగి ఆదిలక్ష్మి,అక్కపల్లి చిన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.

..జనసేన వీర మహిళకు పరామర్శ..

అడ్డతీగల మండలానికి చెందిన జనసేన వీర మహిళ సీతామాహాలక్ష్మి ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడింది. ఇటీవల కాలంలో ఆమె తన బిడ్డను కోల్పోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, విజయభాస్కర్ లు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అక్కపల్లి పండు, సాగర్, శ్రీను బాబు గోపిక్రిష్ణ, తదితర కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడుకు శ్రీ వినాయక తాపీ పనివార్ల సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం



అడ్డతీగల, ఆగస్టు, 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల సీతారామ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మికుడు మడకం రాజుకు ఆర్థిక సహాయం అందించినట్లు శ్రీ వినాయక తాపీ పనివార్ల సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. మడకం రాజు పనిచేస్తుండగా పట్టు తప్పి కింద పడిపోవడంతో కాలు విరిగిపోయింది, పనికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నందున వారి కుటుంబ సభ్యులు ద్వారా తెలుసుకొని ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా యూనియన్ తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పి రూ2000 లు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుల్లల సురేష్ బాబు, లింగం పెద్దకాపు, చాగంటి ఆదినారాయణ, తలారి శ్రీను, రాజు,కన్నబాబు, సూరిబాబు, గంగాధర్, వీరబాబు తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తాం

తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతాం

ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సమావేశంలో గంట్ల



సీతంపేట, ఆగస్టు, 1, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ యూనియన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన ఏపిబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అర్బన్ యూనిట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పి.నర్సింగరావు, నాయుడు, కె.బాబూరావు, మళ్ల దేవ్రప్రసాద్, నాయుడు, ఏ.సురేష్, ఏ.శేషు, జిఆర్ ఎస్ రమేష్, ఎన్.నెలరాజు, శివ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## నేడు నాలుగు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా బంద్

ఆనందపురం, ఆగస్టు, 1, ప్రభాతవార్త

ఆనందపురం సబ్ స్టేషన్ లో శుక్రవారం మెయింటెనెన్స్ పనులు చేపడుతున్న దృష్ట్యా నాలుగు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈ ఈ పోలారి శ్రీనివాస రావు ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వేములవలస, పెద్దిపాలెం, ఆనందపురం, లొడగలవానిపాలెం, ఎన్.సి.కాలనీ ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. ఈ కారణంగా వేములవలస, పెద్దిపాలెం, ఆనందపురం, యల్.వి.పాలెం ఎన్.సి.కాలనీ తదితర ప్రాంతాలకు గృహ, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఉండదని ఈ సందర్భంగా తెలిపారు.

## 27వ తేదీతో ఏ.పి. ఓపెన్ స్కూల్ పది, ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ దరఖాస్తు ఆఖరు

పాడేరు, ఆగస్టు, 1, ప్రభాతవార్త

ఈ నెల 27 వ తేదీ లోగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠము ద్వారా 2024-2025 విద్యా సంవత్సరంసకు సంభందించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో అడ్మిషన్ పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆర్. శశి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో చేరుటకుగాను 14 సంవత్సరాలు నిండిన వారు, ఇంటర్మీడియట్ చేరుటకుగాను పదవ తరగతి పాసై 15 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తులు చేయుటకు అర్హులని, దరఖాస్తు చేసుకోవడానికి www.apopenschool.ap.gov.in వెబ్సైట్‌ను సంప్రదించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, ఆన్లైన్‌లో సబ్మిట్ ఆగష్టు 28వ తేదీలోగా దరఖాస్తులు సంర్పించవచ్చని, ఆగష్టు 28వ తేదీ లోగా అడ్మిషన్ ఫీజు చెల్లించవచ్చని, Rs. 200/- లేటు ఫీజుతో సెప్టెంబర్ తొమ్మిదివ తేదీ వరకు అడువు ఉందని డిఇఓ వివరించారు. ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనవల్సిందిగా ఆయన కోరారు. అదనపు సమాచారం కొరకు www.apopenschool.ap.gov.in వెబ్ సైట్ ను లేదా మీకు సమీపంలోని AI సెంటర్ ను సంప్రదించి పూర్తి వివరములు పొందగలరని తెలిపారు.

## పాఠశాలలకు పర్జాల వితరణ..



నక్కపల్లి, ఆగస్టు, 1, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామం లో జనసేన పార్టీ అధ్యక్షులులిపీక్కి స్వామిలి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిందను కూర్చున్న అందుకు అవసరమైన పరజాలను అందజేశారు ఈ పరిస్థితిని తెలుసుకున్న పీక్కి స్వామి స్పందించి విద్యార్థులకు పరజాలు అందజేయడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించే విధంగా ఆటల్లో గెలుపొందిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడానికి జనసేన పార్టీ కార్యవర్గం ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు, జనసేన పార్టీ పిక్కి తాతాజీ, యూత్ లీడర్ కుందేటి శీను, కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్, మహేష్, వంశీ, బలరాం ఉన్నారు

## ప్రతినెలా రెండుసార్లు ట్యాంకులు తప్పనిసరిగా శుభ్రం చేయించాలి. చిన్న రమణయ్యపేట గ్రామపంచాయతీ

దేవీపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త




చిన్న రమణయ్యపేట గ్రామపంచాయతీలో అల్లూరి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా గ్రామంలో గల వివిధ నీటి ట్యాంకుల్ని అన్ని శుభ్రం చేయడం జరిగినది. ప్రతి 15 రోజులకు ఒకసారి బ్యాంకులో తప్పనిసరిగా శుభ్రం చేస్తున్నామని మరియు వాటిని క్లోరినేషన్ కూడా చేస్తున్నావని పంచాయతీ కార్యదర్శి కే.వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్న రమణయ్య గ్రామ సర్పంచ్ మడకం దుర్గ తో పాటుగా వార్డు మెంబర్లు కూడా పాలుపంచుకున్నారు.

# ఆగని పిడిఎస్ బియ్యం.. అక్రమ రవాణా

యథేచ్ఛగా పిడిఎఫ్ అక్రమ రవాణా పట్టించుకోని అధికారులు

అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే

అయినా ఎవరు నోరు మెదపని వైనం

పిడిఎఫ్ బియ్యం కోసం సారా బెల్లం అమోనియా బస్తాలు సప్లై చేస్తున్న వ్యాపారస్తులు

ఆమ్యమ్యం మత్తులో దానికి సంబంధించిన అధికాకరులు

దేవీపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త



ప్రభా త వార్తమండలంలో 14 పంచాయతీల్లో కొన్ని చోట్ల నుండి పిడిఎస్ బియ్యాన్ని కొని మరికొన్నిచోట్ల సారాయి బెల్లం అమ్మునియాకి మార్పిడి చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు సమాచారం. బియ్యం యేదేచ్చగా రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించక మానదు. అర్ధరాత్రి సమయంలో పిడిఎస్ బియ్యం ఆటోలు,మోటార్ బైకులు ద్వారా గోకవరంలో గోదాం లు ఏర్పాటు చేసుకుని అక్కడికి తరలిస్తున్నారు. అక్కడ నుంచి లారీల ద్వారా తరలిస్తున్నారని సమాచారం అయితే ఆ బియ్యం ఎక్కడికి చేరుతుందనే విషయం అధికారులు నెగ్గ తేల్చాల్సి ఉండగా అలాంటిదేమీ జరగనట్లే ఉండడంతో అధికారులు అంతర్యం ఏమిటో అంతుబట్టడం లేదు. ఇటీవల కాలంలో తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలోని పలుచోట్ల విజిలెన్స్ అధికారులు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో దాడులు చేసి వేల టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నా ఆయాచోట్ల యధావిధిగా తిరిగి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు సమాచారం..వాటి పైన ఉక్కు పాదం మోపాలని పలువురు వాపోతున్నా అధికారులు మాత్రం తిరిగి ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. యదేచ్చగా ఆటోల్లో మోటార్ సైకిళ్ళ పై పిడిఎస్ బియ్యం ప్రతినిత్యం రవాణా జరుగుతున్న ఎవరూ పట్టించుకోకపోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. మోటార్ సైకిల్ పై కొని యదేచ్చగా తరలిస్తున్న అధికారులు నాయకులు ఎవరూ ఆ విషయం గురించి పట్టించుకోకపోవడం దారుణం అని పలువురు విస్తూపోతున్నారు. అసలు అధికారులు ఎందుకు మేనమేషాలు లెక్కిస్తున్నారు? నాయకులు అండ వీరికి ఉందనా? లేక అధికారుల అలసత్వం దీనికి కారణమా? అన్న విషయం తెలియాల్సి ఉన్నది. ఇప్పటికైనా జాగ్రత్త వహించి ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టకుండా కట్టడి చేయవలసిన అవసరం సంబంధిత అధికారులపై ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు...




## ఇంటి ఇంటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన రంపచోడవరం అబ్జార్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్



దేవీపట్నం, ఆగస్టు, 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ రోజు ఉదయం నుంచి మండలంలో ఇందుకూరు పేట, ఇందుకూరు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన నియోజకవర్గ అబ్జార్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ గారు మరియు మండల పార్టీ ప్రెసిడెంట్ మరిశెట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి) కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వహణ కార్యదర్శి మాగపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, నియోజవర్గ మీడియా కోర్డనేటర్ కేశవరపు చంద్రకుమార్ (మీ పండు), ఇందుకూరుపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రామకృష్ణ,సీనియర్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, పుట్టపల్లి మల్లేష్, పాతాళ పండు,పోతుల వాసు, జనసేన నాయకులు కట్టుమూరు వీరబాబు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు... మీ పండు

## హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ కుటుంబానికి అండగా ఉంటాం..

కొమ్మ సింహాచలం చిత్రపటానికి నివాళి అర్పించిన:

మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 1, ప్రభాతవార్త



హుకుంపేట మండలం హుకుంపేట స్థానిక ఎంపీటీసీ కొమ్మ రమ భర్త కొమ్మ సింహాచలం వి ఆర్ పి ఇటీవల స్వర్గస్తులైన సందర్భంగా శుక్రవారం నాడు సంస్మరణ దినం(దినకార్యం)లో మాజీ మంత్రి,అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని కొమ్మ సింహాచలం చేత్రపటానికి ఘన నివాళి అర్పించారు. అనంతరం కొమ్మ సింహాచలం కుటుంబానికి పరామర్శించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కొమ్మ సింహాచలం లేని లోటు తీర్చలేనిదని నా కుటుంబంలో ఒకరిని కోల్పోయనని రమ కుటుంబానికి అండగా ఉంటామని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సగర సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,తాడేపుట్టు సూపర్ సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, సర్పంచులు సోకెలి కృష్ణరావు,బొంజుబాబు, మాజీ సర్పంచ్లులు కూడా వెంకటరావు, నరంజి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీలు చప్పాలి శంకర్ రావు, కర్జ అచ్చి బాబు, టీడీపీ నాయకులు కిషోర్,లైకోన్, మురళి సాగర్, మహేష్ టీడీపీ మహిళా నాయకులు కిముడు, మహేశ్వరీ, సాగర సత్యవతి, ఎల్ బి కళావతి తదితరులు పాల్గొన్నారు

## సున్నం సతీష్ హత్య కేసులో మరో ఇద్దరిని రిమాండ్

ఎలమంచిలి, ఆగస్టు, 1, ప్రభాతవార్త

సున్నం సతీష్ హత్య కేసులో మరో ఇద్దరిని రిమాండ్కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలియజేశారు. పట్టణంలోని జూలై 4వ తారీఖున వెలుగులోకి వచ్చిన సున్నం సతీష్ హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించగా నేడు గురువారం మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు మరో ఇద్దరు నిందితుల్లో ఒకరు రాంకి ఫార్మాసిటీ లో సూపర్వైజర్ గా పనిచేస్తున్న కిల్లి రామకృష్ణ పరవాడ కు చెందిన వ్యక్తి గాను మరొకరు మార్కాపురం చెందిన పూడి నరసింహమూర్తి వ్యక్తులు వీరు ఇరువురు హత్య కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన రాజేష్ కి సహకరించారు మొత్తం ప్రస్తుతానికి ఈ హత్య కేసులో నలుగురిని అరెస్ట్ చూపించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ తెలియజేశారు

## హెచ్‌పి గ్యాస్ కనెక్షన్ ఈకేవైసీ చేయాలంటే 400 కట్టాల్సిందే

సందులో సడేమియా అంటూ గ్యాస్ లబ్ధిదారుల నుండి అధికంగా పైసా వసూల్

గూడెం కొత్తవీధి, ఆగస్టు, 1, ప్రభాతవార్త



మండలంలో హెచ్ పి గ్యాస్ ఈ కేవైసీ చేయించుకోవాలంటే 400 కట్టాల్సిందే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నేపథ్యంలో భాగంగా త్వరలో ప్రతి ఇంటికి 3 గ్యాస్ బండలు సంవత్సరానికి ఫ్రీగా ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తప్పనిసరిగా ప్రతి గ్యాస్ వినియోగదారుడు తాము వినియోగిస్తున్న గ్యాస్ కేంద్రాల వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలని తెలపడంతో అసలు కథకు తెర లేచింది కచ్చితంగా గ్యాస్ కేంద్రాలకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం ఉండడంతో దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావించిన గూడెం కొత్త వీధి హెచ్ పి గ్యాస్ స్టేషన్ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వస్తున్న హెచ్పీ గ్యాస్ లబ్ధిదారుల నుండి ఈ కేవైసీ చేయడానికి 200 ఇతర ప్రాంతాల నుండి ట్రాన్స్ఫర్ చేయడానికి 200 బ్యాంకు లింకేజీ చేయడానికి 200 అన్ని బాగుంటే ఓన్లీ ఈ కేవైసీ చేయడానికి 200 ప్రతి లబ్ధిదారుల వద్ద తీసుకుంటున్నారు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే కరెంటు లేదు నెట్ పనిచేయడం లేదు మీరు మళ్ళీ రేపు రండి అంటూ వెనక్కి పంపిస్తున్నారు గ్యాస్ ఇకవైసీ ప్రతి ఒక్కరు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉండడంతో దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి గూడెంకొత్తవీధి హెచ్ పి గ్యాస్ స్టేషన్ నిర్వాహకులు తమ ఇష్టానుసారం ప్రజల వద్ద నుండి అధిక మొత్తంలో నిధులు వస్తువులు చేస్తున్నారు ఈ విషయంపై ఇటీవల కొందరు లబ్ధిదారులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించిన దీనికి సంబంధించి రెవెన్యూ హెచ్పి విజిలెన్స్ అధికారులు ఎవరూ స్పందించకపోవడం పట్ల గ్యాస్ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు పట్టపగలే గ్యాస్ ఈ కేవైసీ కి నిధులు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా తీసుకుంటున్న మండల రెవెన్యూ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల పలువురు ఆందోళన ఆవేదన వ్యక్తపరుస్తున్నారు పబ్లిక్ గా తమ వద్ద నుండి గ్యాస్ ఈ కేవైసీ కోసం నిధులు తీసుకున్నారని నిర్భయంగా వెల్లడించిన దానిని తూతూ మంత్రంగా దర్యాప్తు జరిపి పక్కన పడేశారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని గ్యాస్ ఈ కేవైసీ ఫ్రీగా చేసేలా చూడాలని లేదంటే ఈ విషయం అల్లూరి జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని పలువురు లబ్ధిదారులు తెలిపారు.

## గిరిజనులకు అవసరమైన శిక్షణలు ఎంపిక చేయండి



- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:

పాడేరు, ఆగస్టు, 1, ప్రభాతవార్త

జిల్లాలో గిరిజన యువతకు అవసరమైన రంగాలను ఎంపిక చేసి, అందులో శిక్షణ ఇవ్వాలని, తద్వారా వారికి ప్రత్యక్షంగా పరోక్షంగా లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న గిరిజన యువతకు ఇచ్చే శిక్షణలు వారికి ఉపయోగ పడే విధంగా ఉండాలని, శిక్షణా సంస్థలకు లబ్ధి చేకూర్చే విధంగా ఉండకూడదని స్పష్టం చేసారు. స్థానిక అవసరాలు గుర్తించి ఆయా రంగాలలో శిక్షణ ఇవ్వడం వల్ల వారికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. అదేవిధంగా కొన్ని శాఖలు అందిస్తున్న శిక్షణలు కాకుండా ఇతర శిక్షణలు అందించాలని, జిల్లాలో, జిల్లా పరిసర ప్రాంతాలలో ఉపాధి లభించే రంగాలలో శిక్షణ ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ విశ్లేషించారు. వ్యవసాయ రంగంలో వ్యవసాయ యాంత్రీకరణ జరుగుతున్నా నేపథ్యంలో వాటి మరమ్మత్తులపై శిక్షణ ఇవ్వడానికి డిపిఆర్ అందించాలని, డిటిహెచ్ ఇన్స్టాలేషన్ పై శిక్షణ ఇవ్వడానికి అవసరమైన డాటా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఐటిడిఎ ల ప్రాజెక్ట్ అధికారులతో చర్చించి ఆయా ప్రాంతాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ యంత్రాల పరికరాల మరమ్మత్తులు, వ్యవసాయ, ఉద్యాన వేల్యూ యాడెడ్ అంశాలు, టూరిజం, హాస్పిటాలిటీ, నిర్మాణ రంగం, హెల్త్ కేర్, యాగ్రిగేటింగ్, లాజిస్టిక్స్, తేనేటీగల పెంపకం, వెదురు వస్తువులు తయారీ, పోలీసు రిక్రూట్మెంట్, సెక్యూరిటీ గార్డు, తదితర రంగాలలో శిక్షణ ఇవ్వడానికి కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో %ణ=ణూ ాణ% వి. మురళి, జిల్లా నైపుణ్య శిక్షనాదికారి ప్రశాంత్, జిల్లా పరిశ్రమల మేనేజర్, ఉపాధి కల్పనాదికారి సంగీత, పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్సు సుజాటం వెంకటేశ్వర్, డిగ్రీ కళాశాల తరుపున గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## డొంకరాయి చెక్ పోస్ట్ వద్ద సిఆర్పిఎఫ్ సిబ్బందితో వాహనాలు తనిఖీ

చింతూరు, ఆగస్టు, 1, ప్రభాతవార్త



మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో డొంకరాయి ఎస్సై శివకుమార్ సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి గురువారం వాహనల తనిఖీ చేపట్టారు .అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా, చింతూరు సిఐ శ్రీ గజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా డొంకరాయి గ్రామంలో ఉన్న పోలీస్ చెక్ పోస్టు వద్ద సిఆర్పిఎఫ్ సిబ్బందితో, పోలీస్ స్టేషన్ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేశారు. జులై 28వ తేదీ నుంచి ఆగస్టు మూడో తేదీ వరకు మావోయిస్టులు వారోత్సవాలు ప్రకటించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఉద్దేశంతో అధికారుల ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలియజేశారు. వాహనాలు తనిఖీ చేయడం ద్వారా అక్రమంగా రవాణా చేసే గంజాయిని కూడా అడ్డుకోవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా మోటార్ వెహికల్ చట్టంను ఉల్లంఘించిన వాహనదారులపై ఫైన్ విధించడం జరిగిందని తెలియజేశారు.

# రాత్రి వేళ పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

ఈనాడు లే ఔట్, ఎన్.టి.ఆర్ పార్కు, సాగర్ నగర్ ప్రాంతాలను పర్యటించిన వైనం

అసాంఘిక కార్యకలాపాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు

విశాఖ క్రైమ్, ఆగస్టు, 1, ప్రభాతవార్త




విశాఖ నగర పోలీస్ కమిషనర్ తనదైన శైలిలో దూసుకుపోతున్నారు.. టోల్ ఫ్రీ నెంబర్ 7995095799 అనే ఆయుధాన్ని ప్రజలకు అందజేసి నగరంలో జరుగుతున్న నేరాలు,సమస్యలు,అవినీతి పోలీసుల బాగోతాన్ని ఫిర్యాదుల రూపంలో తెలుసుకొంటూ చర్యలు చేపడుతున్నారు..ప్రజలనే తన కళ్ళు, చెవులుగా చేసుకొని ప్రక్షాళన చేస్తున్న సీపీ శంఖబ్రత కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు..ప్రతీ రోజు ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరిస్తూనే అవినీతి ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెట్టేలా చేస్తున్నారు..ఇప్పటికే అవినీతికి పాల్పడిన కొందరిపై సస్పెన్షన్ వేటు వేసి నిజాయితీగా పనిచేయకపోతే ఉపేక్షించేది లేదంటూ పోలీస్ అధికారులకు,సిబ్బందికి హెచ్చరికలు తెలియజేశారు.. అలాగే కోణద్ర బైతులు ఇచ్చిన అఫిర్యాదులపై నగరంలోని రాత్రి వేళ జరిగే వాస్తవ పరిస్థితిలను తెలుసుకోవడానికి సీపీ శంఖబ్రత బాగ్చి స్వయంగా పోలీసింగ్ నిర్వహించారు..బుధవారం రాత్రి అకస్మాత్తుగా ఈనాడు లే ఔట్, ఎన్.టి.ఆర్ పార్కు, సాగర్ నగర్ ప్రాంతాలను పర్యటించి వాస్తవ పరిస్థితిలను స్వయంగా గమనించారు సాగర్ నగర్ ప్రాంతాన్ని స్వయంగా పోలీసింగ్ చేయగా ఆయా ప్రాంతాలలో లైటింగ్ లేకుండా చీకటిగా ఉండి, పొదలు దట్టముగా ఉండి దొంగతనాలకు, ఇతర అసాంఘిక చర్యలు జరగడానికి ఆస్కారం ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు.. దీంతో సంబంధిత ద్వారకా ఇంచార్జీ ఏసిపి సిహెచ్. వివేకానందకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు, సిపి ఆదేశాలను అనుసరించి గురువారం సాయంత్రం ఆయా ప్రాంతాలను జివిఎంసి అధికారులతో ఏసిపి సందర్శించి పొదలు పూర్తిగా తీయించుటకు, లైటింగ్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టారు.. , సిపి రాత్రి వేళ ఆకస్మికంగా ఆయా ప్రాంతాల రక్షణ పట్ల, అసాంఘిక చర్యల పట్ల తీసుకుంటున్న చర్యల పై ప్రజలు తమ హర్షం తెలియజేశారు. ఈ సందర్భముగా సిపి డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,గారు మాట్లాడుతూ ప్రజలు అందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, నగర ప్రజలు ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయంగా నాకు తెలియజేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని ఈ సందర్భముగా సిపి డా.శంఖబ్రత బాగ్చి తెలియజేశారు. ప్రజలు టోల్ ఫ్రీ 7995095799 నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు పట్టించుకోకపోయినా, లంచం అడిగినా లేదా తీసుకున్నా స్వయంగా తనకు తెలియజేయాలని సీపీ విజ్ఞప్తి చేశారు.సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు చేపట్టి ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పని చేయాలని సూచించారు

## కన్న కూతురిని గర్భవతిని చేసిన తండ్రి కేసులో సంచలన తీర్పు

- నిందితుడు కి జీవిత ఖైదు విధించిన విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు

విశాఖ క్రైమ్, ఆగస్టు, 1, ప్రభాతవార్త



కన్న కూతురిని గర్భవతిని చేసిన ఘటనలో ముద్దాయికి జీవిత ఖైదును విధిస్తూ విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పునిచ్చించి ,, కలకత్తాలో 14 ఏళ్ళ బాలిక తల్లిదండ్రులతో ఉంటుంది.. తల్లి క్యాన్సర్ తో చనిపోవడంతో 2020 ఏడాది లో విశాఖలోని రైల్వే న్యూ కాలనీలో తాత వాళ్ళ ఇంటికి వచ్చింది,, ఈ మేరకు బాలికపై కామాంధుడైన తండ్రి కన్నేశాడు.. వారాంతాలలో వైజాగ్ వస్తూ కూతురితో అసభ్యంగా ప్రవర్తించి, భయపెట్టి పలు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక గర్భవతి కావడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చెందింది.. పోలీసులు కేసును దర్యాప్తు చేపట్టి చార్జిషీట్ దాఖలు చేసారు. నేరం రుజువు కావడంతో ముద్దాయికి యావజ్జీవకారాగార శిక్ష, రూ.30 వేలు జరిమానాతో పాటుగా ముద్దాయి , ప్రభుత్వము నుండి రూ.10 లక్షల 30 వేలు ను బాధితురాలికి చెల్లించాలని స్పెషల్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆనంది గురువారం తీర్పునిచ్చారు.. న్యాయం జరిగేలా వాదనలు వినిపించిన స్పెషల్ పీపీ కరణం కృష్ణ కి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు లో ఆధారాలు అన్ని.. కోర్టు ఎదుట హాజరుపరిచి సత్వరం న్యాయానికి తోడ్పడిన ఏసిపి వివేకానందను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు ..

## పెద్దగెడ్డ ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి



పాచిపెంట, ఆగస్టు 1 ప్రభాతవార్త :

పాచిపెంటకు కూతవేటు దూరంలో ఉనన పెద్దగెడ్డ ప్రాజెక్టు నీరును రాష్ట్ర గిరిజన శాఖ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంద్యారాణి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు ద్వారా 2500 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పెద్దగెడ్డ ప్రాజెక్టు వద్ద అతి త్వరలో పర్యాటకంగా అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. రైతు కళ్లల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం అన్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం సాగునీరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించి వైసిపి ప్రభుత్వం జైకా నిధులు దారిమళ్ళించి రైతులకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ముందుగా మండల కేంద్రమైన పాచిపెంటలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎం.సూర్యనారాయణ, టీడీపీ అధ్యక్షుడు పి.ప్రసాద్ బాబు, ఇరిగేషన్ ఈఈ మురళీకృష్ణ, డిఈ కనకారావు, కోటికిపెంట సర్పంచ్ ఇ.అప్పలనాయుడు, పాచిపెంట సర్పంచ్ సంతోషి, పాచిపెంట ఎంపిటిసి సభ్యుడు పల్లె ఉమామహేశ్వరరావు, పాంచాలి సర్పంచ్ యుగంధర్, మంచాడ వలస సర్పంచ్ సావిత్రి పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీని పరిశీలించిన కలెక్టర్



లక్కవరపుకోట, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలోని గురువారం నిర్వహించిన ఇంటింటి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండలం లోని ఎల్.కె.ఎస్.పురం జిల్లా కలెక్టర బి.ఆర్. అంబేడ్కర్ పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ ఈ రోజు రరేపటిలోగా మొత్తం పింఛన్లు ఇంటింటికి వెళ్ళి ఉద్యోగులు అందజేయాలని అందుకు తగ్గట్టుగా ఇప్పటికే ఉద్యోగులు 2.80 లక్షల పింఛన్‌దారులలో 95 శాతం పింఛణ్ దారులకు నగదు అందజేశారని అన్ని మంలాల్లో పంపిణీని పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్‌రాజు, ఎంపిడిఒ రూపేష్, తహశీల్దార్ ప్రసాదరావు సచివాలయ ఉద్యోగులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మోగిన ఎన్నికల నగారా!



గజపతినగరం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

పాఠశాలల్లో ఎన్నికల నగరా మోగిందది. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ నియామకానికి సంబందించి ఎనికల నోటిఫికేషన్ ప్రదానోపాధ్యాయులు జారీ చేశారు. మధ్యాహ్నం రంఎడు గంటలకు ఈ ఎన్నికలకు సంబందించి ఓటరు జాబితాను కూడా విడుదల చేశారు. ఈ ఓటర్ల జాబితాను పాఠశాలలో పాటు పంచాయతీ కార్యాలయంలో కూడా అతికించారు. ఓటర్ల జాబితాపై ఈ నెల 5వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరణ ఉంటుందని ఆగస్టు 8న నూతన ఎస్ఎంసి కమిటీలను ఎన్నుకుంటారు. మండలంలో మొత్తం 42 ప్రాథమిక ఐదు ప్రాథమికోన్నత, 8 ఉన్న పాఠశాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓలు ఎస్.విమలమ్మ, సాయి చక్రదర్ తెలిపారు.

## టిడ్కో ఇళ్ల రుణాలపై బ్యాంకర్లతో ఎమ్మెల్యే సమావేశం

బొబ్బిలి, ఆగస్టు 1 ప్రభాతవార్త :

స్థానిక బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల రుణాల కోసం బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో ఇప్పటివరకు 336 ఇళ్లలో 276 ఇళ్లకు 12.02 కోట్లకు గాను 6.25 కోట్లు రుణాలు మంజూరు చేశారు. వారి మారోటియం గడువు 24 నెలలు అయినప్పటికీ గడువు దాటిపోయిన ఇంతవరకు ఇఎంఐ ఎమౌంట్ చెల్లించలేదని బ్యాంకర్లు చెప్పగా అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి బకాయిపడిన అదనపు మొత్తాన్ని చెల్లించి అటు బ్యాంకులకు, ఇటు లబ్దిదారులకు ఇబ్బంది లేకుండా పై అధికారులతో, మంత్రితో మాట్లాడి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి, టిడ్కో ఈఈ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కురుపాంలో పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు



కురుపాం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 1వ తేదీ నుంచి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు కార్యక్రమంలో భాగంగా కురుపాం కస్తూరిభాగాందీ బాలికల విద్యాలయంలో నేత్ర వైద్య సహాయకుడు రమేష్ పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాక్రమంలో రెండు నెలలు పాటు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్యాధికారి డాక్టర్ జీరు నగేష్‌రెడ్డి తెలిపారు. దృష్టి దోషం ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్లజోళ్ళు పంపిణీ చేస్తామని అలాగే నేత్రాలకు సంబందించి ఎటువంటి శస్త్రచికితసలు అవసరమైతే వారికి ఉచితంగా ప్రభుత్వ కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఐ.కిరణకుమారి, ఎఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గరివిడి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



గరివిడి, ఆగస్టు 1 ప్రభాతవార్త :

గరివిడి పోలీస్టేషన్ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గురువారం సందర్శించారు. రికార్డులు స్టేషన్ పరిస రాలను పరిశీలించారు. పాత బైకులు రివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ ఇసుక తరలింపు వాహా నాన్ని పరిశీలించారు. సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు గౌరవ వందనాన్ని ఎస్పీ స్వీకరించారు. కార్యక్రమంలో డిఎస్పీ ఎ.ఎస్ చక్రవర్తి, సి.ఐ షణ్ముఖరావు, గరివిడి ఎస్ఐ ఎల్.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



భోగాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలో భోగాపురం గ్రామంలో ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతుబంగార్రాజు పాల్గొన్నారు. అవ్వాతాతలకు పింఛన్‌ను అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువత పసుపులేటి లోకేష్‌బాబు, జనసేన సీనియర్ నాయకుడు పల్లంట్ల జగదీష్, పల్లంట్ల రాంబాబు టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి బొడ్డ రమణబాబు, శేషగిరి, వినయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందించిన జెఎల్ఎం



మక్కువ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

కాశీపట్నం సచివాలయం పరిధిలోగల మునక్కాయ వలస గ్రామానికి చెందిన నడితోక విశ్వనాథం అనే లబ్దిదారుడు విశాఖపట్నం ప్రభుత్వ చెస్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఒకటో తేదీన పింఛన్ అందించాలని తమ సొంత ఖర్చులతో వెళ్ళి విద్యుత్ శాఖ జేఎల్ఎం జగదీష్ పింఛన్‌ను అందించాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పింఛన్ ఆసుపత్రికి వచ్చి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## తహశీల్దార్‌గా డి.రవి బాధ్యతలు స్వీకరణ



పాచిపెంట, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంట మండల తహశీల్దార్‌గా డి.రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేసి బదిలీపై పాచిపంట తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తారని ఆయన అన్నారు. ఏ ఒక్క రెవెన్యూ పరంగా సమస్య వచ్చిన నేరుగా నన్ను సంప్రదించవచ్చునన్నారు.

## డిప్యూటీ డీఎంహెచ్ఓగా జగన్మోహన రావు బాధ్యతలు స్వీకరణ



పార్వతీపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

డిప్యూటీ డిఎంహెచ్ఒగా డాక్టర్ టి.జగన్మోహన రావు గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇంతవరకు డాక్టర జగన్మోహనరావు జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్‌గా, జిల్లా మలేరియా అధికారి జిల్లాలో సేవలు అందించారు. పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశ్యాక అధికారి కె.విజయ పార్వతి ఆదేశాల మేరకు గురువారం పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డిఎంఅర్‌హెచ్‌గా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర జగన్మోహన్ మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల ద్వారా మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తానన్నారు. జిల్లా ప్రాథమిక వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి.ఎల్.రఘుకుమార్, వైద్యాధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పదవీ విరమణ ఎవరికైనా తప్పదు : డిఎస్పీ



రామభద్రపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

ఉద్యోగంలో నిర్ణీత సమయంలో ఎవరికైనా పదవీ విరమణ తప్పదని, తమ పదవీ కాలంలో చేసిన సేవలు జీవితాతం గుర్తుండిపోయే విధంగా పౌరులు తమకందిన సేవల పట్ల సంతృప్తి చెందే విధంగా మ విదులను నిర్వర్తించే వారే అందరి హృదయాల్లో నిలిచిపోతారని బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలో భూశాయివలస గ్రామంలో గల ప్రైవేటు ఫంఒన్ హాల్‌లో బొబ్బిలి గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీపాన తిరుమలరావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు పాల్గొని ప్రసంగించారు. బొబ్బిలి సిఐగా ఆయన చేసిన సేవలు ఎవరికీ ఇబ్బంది పెట్టివిగా ఉండేవి కావని ఏ పార్టీ వారైనా ఆయనను అభిమానించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయనగరం, గజపతినగరం బొబ్బిలి టౌన్ సిఐలు బి.వెంకటరావు, ఎస్.వి ప్రభాకరరావు, నరసింహరావు, నాగేశ్వరరావులు, గజపతినగరం, టగంట్యాడ ఎస్.ఐలు మహేష్, సురేంద్రనాయుడులు, లోకబందు విదాయసంస్థల అధినేత తూముల కార్తీక్, ఇంటర్నేషనల యునైటెడ్ కలాం పౌండేషన్ ఏపీ అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, బాడంగి జడ్పీటీసీ పెద్దింటి రామారావు పాల్గొని ప్రసంగించారు. అనంతరం పదవీ విరమణ పొందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బేబి తిరుమలచారాఉ్యలు రోట్ల క్లబ్ చైర్మన్ జేసి రాజు, ప్రజా సంఘాలు, ఆటో యూనియన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లు పంపిణీ చేసిన మంత్రి సంధ్యారాణి



సాలూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :

టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణ 18, 24వ వార్డులో ఉన్న వృద్దులు, వికలాంగులు, వితంతు పింఛణ్‌లు స్వయంగా మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖమంత్రి గుమ్మిడి సంద్యారాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గురువారం ఆ వార్డులకు చేరుకోగానే సంద్యారాణికి ప్రజలు పూలజల్లుతూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆమె అర్హులైన లబ్దిదారులకు ఇంటింటికి వెళ్ళి ఆమె చేతుల మీదుగా పెన్షన్ నగదు అందించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు ప్రకారం పెన్షన్ పెంచడంతో లబ్దిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపెంచేది దటీజ్ చంద్రబాబునాయుడేనన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రేమ ప్రసన్నవాణి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుడు కిడ్నాప్ కేసు నమోదు

వేపాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలోని అరిగిపాలెం గ్రామంలో బాలుడు కిడ్నాప్‌కు సంబందించి కేసు నమోదు చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు వల్లంపూడి ఎస్.ఐ కె.రాజేష్ గురువారం తెలిపారు. బాలుడు తండ్రి కాపుగంటి సన్యాసిరావు ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎస్.కోట ఎస్.ఎం.ఎఫ్.జి ఇండియా క్రెడిట్ ఫైనాన్స్ సంస్థకు చెందిన ఏజెంట్లు కె.రామకృష్ణ, కె.కృష్ణ అరిగిపాలెం గ్రామానికి చెందిన కాపుగంటి కార్తికేయ అనే బాలుడిని బుధవారం సాయంత్రం కిడ్నాప్ చేసి తీసుకెళ్ళినట్లు తెలిపారు. ఆమేరకు నిందితులను అదుపులోకి తీసుకున్నామని కోర్టుకు తరలిస్తామని ఎస్ఐ తెలిపారు.

## అవ్వతాతలకు పెన్సన్ రూ.4వేలు పెంచిన ఘనత సీఎందే



కొత్తవలస, ఆగస్టు 1 ప్రభాతవార్త :

వృద్దులకు నాలుగు వేలు పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబునాయుడుదేనని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. కొత్తవలస మండలం చింతలపాలెం గ్రామంలో పెన్షన్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు పెన్షన్ అందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఎన్నికల్లో హామీల్లో బాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటికి పెద్ద కొడుకులా ఉంటూ పెన్షన్ నాలుగు వేలు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ మాకెన నీవన్‌పాత్రుడు, ఎల.కోట మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మండల తెలుగుదేశం యువత కోరుబిల్లి ఉపేంద్ర, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు ఎంతో శ్రేష్టం..



గరుగుబిల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :

అమ్మపాలు అమృతం అని పెదగుడబ అంగన్వాడీ కేంద్రం వర్కర్ చింతాడ గౌరమ్మ అన్నారు. కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మండల పరిధిలో పెదగుడబ, గరుగుబిల్లి తదితర గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు వారోత్సవాలు ప్రాముఖ్యను వివరిస్తూ ననిదాలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో అంగన్వాడీ వర్కర్స్ మాట్లాడుతూ తల్లిపాలు ఎంతో శ్రేష్టమని, బిడ్డకు అనారోగ్యాల నుంచి దూరం చేస్తుందన్నారు. పెదగుడబ గ్రామ పంచాయతీ కార్యదర్శి అల్లు రమేష్ మాట్లాడుతూ తల్లిపాలుతో శిశు మరణాలు తగ్గించవచ్చునానని సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల వర్కర్లు పి.కృష్ణవేణి, ఎం.పద్మ, ఎం.స్వాతిలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ బి.దేవి



మెంటాడ, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలోని అరుకు నుంచి తదితర ప్రాంతాల నుంచి గంజాయి రవాణా మార్గానకు అనువైన రహదారి ఉన్నందున వస్తున్న వాహనాలను ఆపి గంజాయి ఎలా తరలి వెళుతుందోని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత సంవత్సరంలో రెండు మూడు దఫాలు ఇలా బారీ మొత్తంలో గంజాయి రవాణా అవ్వడం దొరకడం అధికారులకు అనుమానం రావడంతో ఎస్ఐ బి.దేవి వారి సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు.

## పెన్షన్లను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



కురుపాం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

ప్రభుత్వం ప్రతష్టాత్మకంగా పెన్షన్లు పంపిణీ చేపట్టనుంది. గురువారం కురుపాం మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రం చేపట్టారు. పలు వార్డులలో ఉదయం ఆరు గంటల నుంచే ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఎంపిడిఒ అప్పారావు, పంచాయతీ ఈవో చంద్రశేఖర్, సచివాలయ ఉద్యోగుల తెలుగుదేశం నాయకులు మాజీ జడ్పీటీసీ కలిశెట్టి కొండయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మాజీ ఎంపిపి రమణ మూర్తి, కర్రి శ్రీను, మాజీ వార్డు మెంబర్ గౌరి, గోవింద, అజిత్, చంటి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మాది చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే కిమిడి



మెరకముడిదాం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఒక దాని తరువాత ఒకటి అమలువుతున్నాయని, రాష్ట్ర ఖజానా ఖాళీ అయిన ప్పటికీ ఇచ్చిన హామీలు శతశాతం పూర్తి చేసేందుకు తమ నాయకులు నారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గురువారం మండలంలో ఉత్తరావల్లి, సోమలింగాపురం గ్రామాల్లో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి నెల పింఛన్ 4000 రూపాయలకు పెంచడం జరిగిందని, గత ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి 250 రూపాయలు మాత్రమే పెఇచిందని ఈ సందర్భంగా తెలియజేశారు. పెంచిన పింఛన్లతో పింఛన్‌దారులకు ఆర్థిక భరోసా చేకూర్చినట్లయిందని అన్నారు. అర్హులు ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో పింఛన్ అందుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి పావని, మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు, పార్టీ కార్యదర్శి కెంగువ ధనంజయ, మండల జనసేన పార్టీ అధ్యక్షురాలు రౌతు కృష్ణవేణి నాయుడు, చీపురుపల్లి మంల జనసేన అధ్యక్షుడు విసినిగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు వారోత్సవాలు అవగాహన ర్యాలీ



సాలూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :

సాలూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ బి.సత్యవతి ఆదేశాలు మేరకు ఈ నెల 1వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం పట్టణ 18,19 వార్డులలో అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమో అలాగే అందులో ఉండే పోషక విలువలు గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ తిరుపతమ్మ, ఎఎన్ఎం నాగమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు జె.సత్యవతి, సత్య సూర్యకళ, శ్యామల, జయ, సంతోషికుమారి, సరస్వతి వార్డులో ఉన్న మహిళలు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు బ్యాంకులో లోన్ ఇవ్వాలి



దత్తిరాజేరు, ఆగస్టు 1 ప్రభాతవార్త :

కౌలు కార్డు ఉన్న ప్రతి రైతుకు బ్యాంకు మేనేజర్లు అప్పు ఇవ్వాలని వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. గురువారం కె.ఎస్.ఆర్. పురం గ్రామంలో యూనియన్ బ్యాంకు మేనేజర్‌ని కలిసి కౌలుదారులకు సిసిఆర్సీ కార్డు మీద రైతులకు అప్పు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్‌ని కలిశానన్నారు. ఇంతవరకు 25 మంది రైతులలో లోన్ ఇచ్చామని 16 లక్షలు రెన్యువల్ చేశామని ఇంకా అర్హత ఉన్న వారికి లోన్ ఇస్తామన్నారు. అలాగే పొరలి సొసైటీ గొడౌన్ చూసి బిల్ బుక్కులో రైతు సంతకం తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో బాలరాం పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా అజీరఫీ జాన్



మెరకముడిదాం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలో నూతన తహశీల్దార్‌గా అజీరఫీజాన్ గురువారం బాద్యతలు స్వీకరించారు. ఈయన అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచినపుట్టి నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, రెవెన్యూ సిబ్బంది ఆయనను సాదరంగా ఆహ్వానించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



రామభద్రపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త :

మండలంలోని 78,211 మందికి ప్రతి ఇంటికి వెళ్ళి పింఛన్లు సిబ్బంది ద్వారా పంపణీ చేసినట్లు చెశారు. రామభద్రపురం గ్రామంలో సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు స్వయంగా పింఛన్లు అందరికీ అందజేశారు. ఇది ప్రభుత్వం ఆశయమన్నారు. 90 శాతం పంపిణీ అయినట్లు ఆయన తెలిపారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
పార్వతీపురం బ్రాంచ్ (ISO-9001-2000), డి.నెం.22-2, రాజీవ్ మార్గ్, లక్ష్మణ్ లాడ్జి ప్రక్కన, పార్వతీపురం - 535501, ఆంధ్రప్రదేశ్.

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత'లు:** శ్రీ బందారు వెంకటేష్, తండ్రి : బందారు సత్యనారాయణ, డి.నెం. 11-24/10, వార్డు నెం.21, బ్లాక్ 11, టౌన్ నాయుడు వీధి, పార్వతీపురం - 535501. శ్రీ బందారు వెంకటేష్, తండ్రి : బందారు సత్యనారాయణ, 5-2-4, మాదిరెడ్డి వారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533001. **హామీదారు:** శ్రీ బందారు శ్రీనివాస్, తండ్రి : బందారు సుబ్బారావు, 4-1-121/115/ఎ, వివిఎస్‌టి కాలనీ, నాచారం (సబ్ ఆఫీస్), ఉప్పల్ పోస్ట్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 500076.

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, పార్వతీపురం బ్రాంచ్, పార్వతీపురం, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - టెర్మ్‌లోన్ (హోమ్‌లోన్ - 39100600005582) ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.06-07-2024న** మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.04-07-2024** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **తేది.04.07.2024** నాటికి **రూ.12,88,582.83 పై** (అక్షరాల పన్నెండు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) + **తేది.05-07-2024** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

విజయనగరం జిల్లా, పార్వతీపురం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, పార్వతీపురం సబ్ డివిజన్, పార్వతీపురం మున్సిపాలిటీ, పార్వతీపురం గ్రామం, 21వ వార్డు, 11వ బ్లాకు, టౌన్ నాయుడు వీధి దక్షిణం వరుస, పార్వతీపురం మున్సిపాలిటీ ద్వారా బిల్డింగ్ ప్లాన్ ఆమోదం నెం. B.A.No.91/2008/G1 కలిగి ఉన్న పార్వతీపురం గ్రామ రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నెం.348/9బిపార్ట్ లోని 63 చ॥గ॥లు (52.92 చ॥మీ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఏరియాలో ఆర్‌సిసి క్రింది అంతస్తు నందు 567 చ॥అ॥లు (51.03 చ॥మీ॥లు) ఏరియాతో మరియు ఆర్‌సిసి మొదటి అంతస్తు నందు 567 చ॥అ॥లు (51.03 చ॥మీ॥లు) ఏరియాతో, బిల్డింగ్ మున్సిపల్ అసెస్మెంట్ నెం.1091008085, వాటర్ కనెక్షన్ అసెస్మెంట్ నెం.1091002840, ఎస్.సి.నెం.16925, డోర్ నెం.11-24/10తో గల భవనం యావత్తు ఆస్తి **కొలతలు : తూర్పు నుండి పడమర :** 13.1/2 అ॥లు (4.11 మీ॥లు) వెడల్పు, **ఉత్తరం నుండి దక్షిణం:** 42 అ॥లు (12.81 మీ॥లు) పొడవు. **హద్దులు : తూర్పు :** అదాల జనార్ధనరావు గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ, **దక్షిణం :** అద్దాల పద్మాకరరావు గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ మరియు అద్దాల కృష్ణ గారి పెంకుటిల్లు ఉమ్మడి గోడ, **పడమర :** సర్వరాపు రమణ మూర్తి గారి ఆర్‌సిసి భవనం ఉమ్మడి గోడ, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు యొక్క సైడు కాలువ.

**(సేల్ డీడ్ దాక్యుమెంట్ నెం.1542/2018, తేది.19.04.2018 ప్రకారం)**

తేది : 01-08-2024
ప్రదేశం : పార్వతీపురం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

ఐపిఎల్ వేలం కోసం..

# రిటైన్ ప్లేయర్లు రెడీ

## విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి

## ఫ్రాంచైజీ యాజమాన్యాల కసరత్తు



**ఢిల్లీ:** వచ్చే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 సీజనుకు సంబంధింది త్వరలో జరగబోయే మెగా వేలానికి ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. ఈ సీజనుకు ఫ్రాచైజీలు 6గురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.దీనికి సంబంధించి ఈ అంశంపై తాజాగా ఫ్రాంచైజీల యజమానులతో జరిగిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) సమావేశంలో ఒక క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపధ్యంలోనే తమ టీమ్‌ల్లో అట్టిపెట్టుకునే (రిటైన్), విడుదల చేసే ఆటగాళ్లపై దృష్టి సారించిన ఫ్రాంచైజీలు ఆ దిశగా కసరత్తు ప్రారంభించాయి. ప్రతీ ఫ్రాంచైజీ విదేశీ, స్వదేశీ, క్యాప్డ్, అన్‌క్యాప్డ్ ప్లేయర్ల పేర్లతో కూడిన జాబితాకు రూపకల్పన చేస్తున్నాయి. ఫ్రాంచైజీల వారీగా రిటైన్ చేసుకోయే ఆటగాళ్ల జాబితాలు లీక్ అయినట్లు వెల్లడవుతోంది. రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, విల్ జాక్స్, మొహమ్మద్ సిరాజ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహిపాల్ లోమ్రార్, రాజస్థాన్ రాయల్స్ నుండి సంజు శాంసన్, జోస్ బట్లర్, యశస్వి జైస్వాల్, రియాన్ పరాగ్, ట్రెంట్ బౌల్ట్, రోవ్‌మన్ పావెల్, కోల్‌కతా నైట్ రైడర్స్‌లో సునీల్ నరైన్, ఆండ్రీ రసెల్, శ్రేయస్ అయ్యర్, వరుణ్ చక్రవర్తి, రింకూ సింగ్, మిచెల్ స్టార్క్, ఢిల్లీ క్యాపిటల్స్‌లో రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, జేక్ ఫ్రేజర్, అన్రిచ్ నోర్జే, ట్రిస్టన్ స్టబ్స్, పంజాబ్ కింగ్స్‌లో సామ్ కర్రన్, అర్ష్‌దీప్ సింగ్, శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ, జానీ రిలో రొస్సో, నాథన్ ఇల్లిస్, సన్ రైజర్స్ హైదరాబాద్‌లో భువనేశ్వర్ కుమార్, పాట్ కమిన్స్, ట్రవిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్‌రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, చెన్నై సూపర్ కింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ్, ఎంఎస్ ధోని, శివమ్ దూబే, మతీశ పతిరణ, రచిన్ రవీంద్ర, డారిల్‌మిచెల్, లక్నో సూపర్ జెయింట్స్‌లో మయాంక్ యాదవ్, నికోలస్ పూరన్, మార్కస్ స్టోయినిస్, దీపక్ హుడా, నవీన్ ఉల్ హక్, కృనాల్ ఫాండ్యా, గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, మొహమ్మద్ షమీ, రషీద్ ఖాన్, డేవిడ్ మిల్లర్, స్పెనసర్ జాన్సన్, ముంబై ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రమా, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, గెరాల్డ్ కోయెట్జీ రిటైన్ చేసుకునే జాబితాలో ఉన్నారు.



# క్వార్టర్ ఫైనల్లో దూసుకొచ్చిన లక్ష్యసేన్

## బ్యాడ్మింటన్‌లో ఎదురుదెబ్బ

## ఒలింపిక్స్ నుండి బాక్సర్ నిఖత్ ఔట్

## భారత్ హాకీ జైత్రయాత్రకు బ్రేక్

## ఆర్చరీలో తరుణ్ దీప్‌కు చుక్కెదురు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో కాంస్య పతకం భారత్ ఖాతాలో జమ కాగా, పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. అయితే గురువారం జరిగి ఈ పరిణామాల నేపధ్యంలో భారత్‌కు చెందిన పలువురు అథ్లెట్లు మాత్రం తీవ్ర నిరాశ పరిచారు. పతకాలపై ఆశలు పెట్టుకున్న అథ్లెట్లు వాటి వేట నుండి నిష్క్రమించగా, మరి కొందరు ప్రత్యర్థి చేతిలో ఓటమిపాయ్యారు. పురుషుల సింగిల్స్ బ్యాడ్మింన్‌లో భారత్‌కు చెందిన లక్ష్యసేన్ దూకుడును ప్రదర్శిస్తూ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరాడు. గురువారం పారిస్‌లో జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో లక్ష్యసేన్ భారత్‌కే చెందిన హెచ్‌ఎస్ ప్రణయ్‌పై వరుస సెట్లలో 21-12చ 21-6తో విజయం సాధించాడు. ఈ మ్యాచ్‌లో లక్ష్యసేన్ ప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు.

బ్యాడ్మింటన్‌లో ఊహించని ఓటమి

ఒలింపిక్స్‌లో పతకం ఖాయమనుకున్న విభాగంలో భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి క్వార్టర్ ఫైనల్‌లో ఓడిపోయింది. ప్రపంచ మూడో ర్యాంక్ ద్వయం ఆరోన్ చియా-సో వుయ్ యిక్‌తో గురువారం నాటి మ్యాచ్‌లో విఫలమై ప్యారిస్ టోర్నీ నుండి వైదొలగారు. ఆద్యాంతం ఆసక్తి రేపిన మ్యాచ్‌లో మలేషియా జోడీ చేతిలో 21-13, 14-21చ, 16-21తో ఓడి ఇంటిబాటపట్టారు.

**పతక వేట నుండి నిఖత్ నిష్క్రమణ**

పారిస్ ఒలింపిక్స్‌లో పాతకా వేట నుండి భారత్ బాక్సర్ నిచత్ జరీన్ నిష్క్రమించింది. 50 కేజీల విభాగంలో పోటీపడ్డ నిచత్ ఆసియా స్వర్ణ పతక విజేత, చైనాకు చెందిన వూ యూ చేతిలో 5-0 తేడాతో ఓటమిపాలైంది. ఫ్రీ క్వార్టర్స్‌లో 5-0 తేడాతో నిచత్ బాక్సింగ్ బౌట్‌ను కోల్పోయింది. పారిస్ ఒలింపిక్స్‌లో అన్‌సీడెడ్‌గా నిచత్ పోటీలో దిగింది. తన రేంజ్‌ను అందుకోవడంలో ఆమె ఇబ్బంది పడింది. నిచత్ పంచ్‌లు వెలవెలబోయాయి. 52 కిలోల ఫ్లయ్‌వెయిట్‌లోనూ ప్రపంచ ఛాంపియన్ అయిన చైనా క్రీడాకారిణి బౌట్ మొత్తం ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మెగా గేమ్స్‌లో మెడల్ సాధిస్తుందని భారత్ ఆశించినా, నిచత్ రెండో రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాల్సి వచ్చింది. తొలి రౌండ్‌లో జర్మనీ బాక్సర్ మాక్సీ కరీనా కోయిజర్‌పై నిచత్ గెలుపొందింది.

**బెల్జియం చేతిలో భారత్ హాకీ టీమ్ ఓటమి**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల హాకీ జట్టు బెల్జియం నుండి చుక్కెదురైంది, పతకాల వేటలో జైత్రయాత్ర కొనసాగిస్తూ వస్తున్న హాకీ టీమ్‌కు బ్రేక్ పడింది. బెల్జియంతో హోరాహోరీగా సాగిన గురువారం నాటి మ్యాచ్‌లో హర్మన్ ప్రీత్ సింగ్ సేన ఓటమి పాలైంది. దీతో పూల్ బిలో భారత్ రెండో స్థానానికి పడిపోగా, తాజా విజయంతో బెల్జియం టాప్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఆటలో టోక్యో గోల్డ్ మెడలిస్ట్ బెల్జియంకు గట్టిపోనిచ్చింది. భారత్ తరపున అభిషేక్ గోల్ 18వ నిముషంలో మెరవగా, బెల్యం ప్లేయర్లలో తిబియా స్టాక్‌బ్రోక్స 33వ నిముషంలో, జాన్-జాన్ డొమెన్ 44వ నిముషలంలో చెరో గోల్ సాధించారు. ఫలితంగా 1-2తో భారత్ జట్టు బెల్జియం చేతిలో ఓటమి పాలైంది. ఇక బెల్జియం కూడా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరింది. తదుపరి మ్యాచ్‌లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడనుంది. కాగా భారత్ పురుషుల హాకీ జట్టు ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. అయితే బలాబలాలను పరీక్షించుకునే క్రమంలో గ్రూప్ దశలో నాలుగో మ్యాచ్‌లో భాగంగా వరల్డ్ నెంబర్ వన్ బెల్జియంతో తలపడింది నాకౌట్ దశకు ముందు ధీటైన ప్రత్యర్థిని ఎదుర్కొన్న భారత్ గెలుపొంది ఉంటే ఆత్మ విశ్వాసం ఇనుమడించి ఉండేది.

**ఆర్చర్ తరుణ్‌దీప్ పరాజయం**

పారిస్ ఒలింపిక్స్‌లో ఎన్నో ఆశలు పెట్టుకున్న ఆర్చరీలో భారత్‌కు మరోసారి నిరాశే మిగిలింది. ప్రముఖ విలుకాడు తరుణ్‌దీప్ రాయ్ వ్యక్తిగత విభాగంలోనూ ముందంజ వేయలేకపోయాడు. ఉత్కంఠ భరితంగా సాగిన 64వ రౌండ్‌లో బ్రిటన్‌కు చెందిన టామ్ హాల్ చేతిలో రాయ్ అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. తొలి సెట్‌ను 27-27తో టై చేసిన భారత్ ఆర్చర్ రెండో సెట్ కోల్పోయాడు. అనంతరం మూడో సెట్‌లో పుంజుకుని 28-25తో హాల్‌కు షాక్ ఇచ్చాడు. అయితే నిర్ణయాత్మక నాలుగో సెట్‌లో బ్రిటన్ ఆర్చర్ అసమాన ప్రతిభను కనపరిచి అత్యధిక పాయింట్లు గెలిచాడు. దాంతో హాల్ 6-4తో తరుణ్‌దీపన రాయ్‌పై గెలుపొందాడు.



# మూడో పతకం

## కాంస్యం ముద్దాడిన భారత్ షూటర్ స్వప్నిల్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ ఖాతాలో మరో పతకం జమ చేరింది. దీంతో ఇప్పటి వరకూ భారత్‌కు పతకాల సంఖ్య 3కు చేరింది. గురువారం పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో యంగ షూటర్ స్వప్నిల్ కుసాలే సత్తా చాటి విజయం సాధించాడు. ఫైనల్‌లో 451.4 పాయింట్లతో మూడో స్థానంలో నిలచి కాంస్యాన్ని కైవసం చేసుకున్నాడు. ఆట మొదట్లో స్వప్నిల్ కాస్త నెమ్మదించినప్పటికీ, తర్వాత పుంజుకుంటున్నాడు. ఒక దశలో టాప్-2లోకి దూసుకెళ్లాడు. ఇక చివర్లో ప్రత్యర్థుల నుండి పోటీ ఎదురవడం వల్ల స్విప్నిల్ మూడో స్థానంలో దక్కించుకున్నాడు. స్వప్నిల్ కంటే ముందు 463.6 పాయింట్లతో చైనాకు చెందిన లీ యుకున్ స్వర్ణ పతకం దక్కించుకోగా, 461.3 పాయింట్లతో ఉక్రెయిన్‌కు చెందిన కులిశ్ రజతం సొంతం చేసుకున్నాడు. కాగా, 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో భారత్ పతకం నెగ్గడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ?ఇక ప్రస్తుత ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకూ భారత్ సాధించిన మూడు పతకాలు కూడా షూటింగ్‌లో వచ్చినవి కావడం విశేషం. స్విప్పినల్ కంటే ముందు మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్స్ సింగిల్స్‌లో ఒక కాంస్య పతకం, మనూ బాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీగా 10 మీటర్ల రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మరో కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

# స్వల్పంగా పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర..

## ఎటిఎఫ్ రేటు 2శాతం పెంపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వాణజ్య సిలిండర్ ధరను పెంచాయి. 19 కిలోల సిలిండర్‌పై రూ.6.5-రూ.8కు పెంచి రూ.1,652.50 చేశాయి. నాలుగు నెలల వరుస తగ్గింపు తర్వాత ఈ నిర్ణయం వెలువడడం విశేషం. చివరిసారిగా జులైలో సిలిండర్‌పై కంపెనీలు రూ.30 తగ్గించాయి. మొత్తంగా నాలుగు దఫాల్లో రూ.148 తగ్గింది. తాజా పెంపు తర్వాత 19 కిలోల వాణిజ్య వంటగ్యాస్ సిలిండర్ ధర ముంబైలో రూ.1,605, కోల్‌కతా రూ.1,764.50, చెన్నై రూ.1,817, హైదరాబాద్ రూ.1,872.50, అమరావతిలో రూ.1,841గా ఉంది. గృహావసరాలకు వినియోగించే సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803 వద్ద కొనసాగుతోంది. మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా యధావిధిగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలోలీటర్ పెట్రోల్ ధర రూ.94.72, డీజిల్ ధర రూ.87.62గా ఉంది. విమాన ఇంధన ధరలను (ఎటిఎఫ్) ధరలను ఆయిల్ కంపెనీలు రెండు శాతం పెంచాయి. ఢిల్లీలో ఒక్కో కిలోలీటర్ ధరను రూ.1,827.34 పెంచి రూ.97,975.72 చేశాయి. ఎటిఎఫ్ ధరలను పెంచడం ఇది వరుసగా రెండో నెల. క్రితం నెల కిలో లీటర్‌పై రూ.1,179.37కు పెరిగింది. జూన్‌లో 6.5శాతం తగ్గించడం విశేషం. ముంబైలో ప్రస్తుతం కిలోలీటర్ ఎటిఎఫ్ ధర రూ.91,650.34గా ఉంది. స్థానిక పన్నుల ఆధారంగా ఈ ధరలు రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటాయి. దేశీయంగా ఉత్పత్తి చేసే చమురుపై విధించే అదాటు లాభాల పన్నును కేంద్ర ప్రభుత్వం టన్నుపై రూ.7వేల నుంచి రూ.4,600కు తగ్గించింది. డీజిల్, ఎటిఎఫ్ ఎగుమతులపై మాత్రం సున్నా పన్నును కొనసాగించింది.

# క్రెడిట్ కార్డ్ నుంచి చెప్పుల వరకు ఛార్జీల మోత




**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కొత్త నెల, కొన్ని కొత్త నియ మాలు ఇది మీ జీవితాన్ని మార్చడమే కాకుండా ప్రతి నెల మీపై భారం పెరగడం, తగ్గ డం జరుగుతుంటుంది. బదులుగా ఇది మీ ఇంటి బడ్జెట్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. ఒకవైపు నియమాల ను మార్చడం మీ పనిపై కొంత ప్రభావం చూపుతుంది. అయితే షూస్, స్లిప్పర్స్ కోసం కొత్త ప్రమాణాలు ఆగస్టు 1, 2024 నుంచి దేశంలో అమలు చేయబడుతున్నాయి. కొత్త ప్రమాణాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) సిద్ధం చేసింది. ఇది ఇప్పుడు బూట్లు, చెప్పుల తయారీ నుంచి రిటైల్ అమ్మకాల వరకు ప్రతిదానిపై ప్రభావం చూపుతుంది. అదే సమ యంలో వాటిని తయారు చేయడా నికి ఉపయోగించే ముడి పదార్థాల నుంచి వాటి నాణ్యత వరకు ప్రమాణాల ను సెట్ చేయడం కూడా వాటి ధరలను ప్రభావితం చేస్తుంది. అందు వల్ల మీ బూట్లు, చెప్పులు ఖరీద్దైనవిగా మారనున్నాయి. అయితే ప్రభుత్వం పాతస్టాక్‌ను క్లియర్‌చేయమని కోరిం ది. ఆగస్టు ప్రారంభంలో మీరు పెద్దబ్రాండ్‌లపై విక్రయ ఆఫర్‌లను పొందవచ్చు. కొత్త నిబంధనల తర్వాత, దేశంలో మంచి నాణ్యమైన బూట్లు, చెప్పులు అందు బాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఈ కొత్త ప్రమా ణాలు చిన్న తయారీదారులకు వర్తించవు. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్‌బ్యాంకు అయిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కూడా ఆగస్టు 1 నుంచి అనేక నిబంధనలలో మార్పు లను ప్రకటించింది. ఈ నియమాలు క్రెడిట్ కార్డులకు సంబంధించినవి. ఇప్పుడు మీరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డు ద్వారా ఇంధనంపై రూ.15వేల కంటేఎక్కువ ఖర్చు చేస్తే, మీరు ఇప్పటికీ 1శాతం చెల్లించాలి. అంతకంటే తక్కువ చెల్లింపులకు ఛార్జీ విధించరు. ఇది మాత్రమే కాదు, మీరు నెలకు రూ.50వేల కంటే ఎక్కువ విలు వైన ఫోన్, విద్యుత్, ఇంటర్నెట్ వంటి యుటిలిటీ బిల్లులను చెల్లిస్తే ఒకశాతం అదనపుఛార్జీని చెల్లించాలి. ఈ చెల్లింపులన్నింటికీ ఒక్కో లావాదేవీకి రూ.3వేలు పరిమితి విధింపుఉంది. గూగుల్‌మ్యాప్ వినియోగిం చే వారికి దాని ఛార్జీలను తగ్గించిందిగూగుల్. అంతే ఇది అందరికి కాదని గుర్తించుకోండి. ఇందులో ఉబెర్, ర్యాపిడో వంటి రైడ్‌సేవలు, అలాగే బ్లింకిట్, స్విగ్గీ వంటి డెలివరీ సేవలు ఉంటాయి. గూగుల్ మ్యాప్‌ను వినియోగించే ఇలాంటి సంస్థలకు ఛార్జీలు తగ్గనున్నాయి. గూగుల్ మ్యాప్స్ భారతదేశంలో తన ఛార్జీలను 70శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించిం ది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాల ప్రకారం, అన్ని ఫాస్టాగ్‌లు తమ కెవైసిని అప్‌డేట్ చేయడం తప్పనిసరి.

## వాణిజ్యం




# 25వేల మార్క్‌కు చేరిన నిఫ్టీ

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ రాణించాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ షేర్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 82,129 పాయింట్ల వద్ద, నిఫ్టీ 25,078 వద్ద జీవన కాల గరిష్టాలకు చేరాయి. గరిష్టాల వద్ద అమ్మకాలతో సెన్సెక్స్ 82వేల దిగువకు చేరగా, నిఫ్టీ మాత్రం తొలిసారి 25వేల ఎగువన ముగియడం విశేషం. సెప్టెంబర్‌లో వడ్డీరేట్లు తగ్గింపు ఉంటుందని అమెరికా ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లలో జోష్‌కు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 126 పాయింట్లు పెరిగి 81,867 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 59.75 పాయింట్లు పుంజుకొని 25,010 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.89గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెడ్ సిమెంట్, యాక్సెస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, టిసిఎస్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, స్టేట్ బ్యాంకు ఆఫ్‌ఇండియా, టాటామోటార్స్, హెచ్‌సిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్ సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటాక్ మహీంద్రాబ్యాంకు, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐఎన్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. భారతీయ మార్కెట్లు ఆగస్టు నెలలో 25,000 మానసిక అవరోధం కంటే బలమైన నోట్‌తో ప్రారంభమయ్యాయి. సెక్టార్లలో ఎనర్జీ టాప్ గెయినర్‌గా ఉండగా, మీడియా, రియాల్టీ అత్యధికంగా సరిదిద్దబడ్డాయి. మిడ్, స్మాల్‌క్యాప్‌లు వరుసగా 0.85శాతం, 0.98శాతం చొప్పున లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 80.68 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ధర మరింత పెరిగి ఔన్సు 2,479 డాలర్ల స్థాయికి చేరింది.




# 'సిఎడ్జ్ టెక్నాలజీస్‌కు ఎన్పీసిఐ షాక్..

**ముంబై, ఆగస్టు 1:** సి ఎడ్జ్ టెక్నాలజీస్ అందించే అన్ని రకాల రిటైల్ చెల్లింపు సేవలను కంపెనీ రన్స్ వేర్ దాడికి గురైందని ఆరోపణలు వచ్చాయి. దీంతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) చర్యలు తీసుకుంది. ఎన్పీపిఐ సేవలను డిస్‌కనెక్ట్ చేసింది. ముంబైకి చెందిన టెక్నాలజీ కంపెనీ ప్రధానంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార బ్యాంకులకు చెల్లింపు సేవలను అందిస్తుంది. సి ఎడ్జ్ అనేది సాఫ్ట్‌వేర్ మేజర్ టిసిఎస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మధ్య జాయింట్ వెంచర్‌గా ఉంది. ఈ విషయానికి సంబంధించి ఎన్పీసిఎ ట్వీట్ చేసింది. చెల్లింపు పర్యావరణ వ్యవస్థపై పెద్ద ప్రభావాన్ని నివారిం చడానికి ఎన్‌పిసిఐ ద్వారా నిర్వహించబడే రిటైల్ చెల్లింపు వ్యవస్థలను యాక్సెస్ చేయకుండా సి ఎడ్జ్ టెక్నాలజీలను ఎన్‌పిసిఐ తాత్కాలికంగా వేరు చేసింది అని పేర్కొంది. ఈ చర్య కారణంగా సిఎడ్జ్ టెక్నాలజీస్ ద్వారా ఆధారితమైన అన్ని బ్యాంకుల కస్టమర్‌లు యుపిఐ, ఐఎంపిఎస్, ఎన్పీసిఐ అందించిన రిటైల్ చెల్లింపు సేవలను యాక్సెస్ చేయలేరు. 'మొత్తం వాల్యూమ్ ప్రభావం పరంగా ఇది ఒకశాతం కంటే తక్కువగా ఉంటుంది. అయితే పెద్ద బ్యాంకింగ్ పర్యావరణ వ్యవస్థ సురక్షితంగా ఉందని నిర్ధారించడానికి ఎన్‌పిసిఐ దాని వ్యవస్థలను వేరుచేయవలసి వచ్చింది' అని తెలిసిన సీనియర్ బ్యాంకర్ చెప్పారు. పునరుద్ధరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు.

= Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.